# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 318, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం - 30 - జనవరి - 2025


## మరో 5 ఏళ్లలో 100 ప్రయోగాలు? ఎందుకు వీలుకాదన్న ఇస్రో చీఫ్




శ్రీహరికోట: జీఎస్ఎల్వీ ఎఫ్-15 రాకెట్ ద్వారా ఇవాళ ఇస్రో నావిగేషన్ శాటిలైట్‌ను నింగిలోకి పంపింది. దీంతో వందో ప్రయోగ మైలురాయిని ఇస్రో అందుకున్నది. వంద రాకెట్ ప్రయోగాలను చేపట్టేందుకు ఇస్రోకు 46 ఏళ్లు పట్టింది. అయితే డబుల్ సెంచరీ మాత్రం మరో అయిదేళ్లలోనే పూర్తి కానున్నట్లు ఇస్రో పేర్కొన్నది. రానున్న అయిదేళ్లలో మిగతా..2లో

## అప్పట్లో పుతిన్ ను చంపేందుకు ప్రయత్నించారు.. బైడెన్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు




- అమెరికా రాజకీయ విశ్లేషకుడు కార్ల్ సన్ తాజా వ్యాఖ్యలు
- దీనికి బలమైన ఆధారాలు లేవని ఒప్పుకున్న కార్ల్ సన్
- మూడో ప్రపంచ యుద్ధం ప్రారంభించడమే లక్ష్యంగా పలు కుట్రలు చేశారని ఆరోపణ

## చాలా బాధాకరం.. మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ భావోద్వేగం..




ఢిల్లీ : మహా కుంభమేళా.. ఆపై మౌని అమావాస్య.. ఇవాళే ప్రయాగ్‌రాజ్‌లో పుణ్యస్నానం ఆచరించాలన్నది భక్తుల ఆరాటం. అందులోనూ సంగం ఘాట్‌కు వెళ్లాలన్న ప్రయత్నం. ఈ క్రమంలో తొక్కిసలాట జరిగింది. అక్కడి తొక్కిసలాటలో చాలా మంది ప్రాణాలు కోల్పోయారని సమచారం.. దీనిపై యుపీ సర్కారు అధికారిక ప్రకటన చేయలేదు.. మిగతా..2లో

## తెలుగు రాష్ట్రాల్లో మోగిన ఎమ్మెల్సీ ఎన్నికల నగారా.. ఫలితాలు ఎప్పుడంటే?




- ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల
- ఫిబ్రవరి 3న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
- ఫిబ్రవరి 27న పోలింగ్
- మార్చి 3న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు
- తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు

# ఢిల్లీలో గెలుపు వారిదే - తేల్చేసిన ప్రముఖ సర్వే..!!

## రోజు రోజుకీ మారుతున్న లెక్కలతో ఢిల్లీ అసెంబ్లీ సమరం

- హోరా హోరీ పోరు ఢిల్లీలో ఎన్నికలపై సర్వే సంస్థలు రంగంలోకి దిగాయి
- సర్వేలో తేలిందేంటి ఢిల్లీ ఎన్నికల్లో సగానికి పైగా ఓటర్లలో మహిళలే ఉన్నారు
- ఇప్పటికే మూడు ప్రధాన పార్టీలు తమ మేనిఫెస్టోలను ప్రకటించాయి
- ఫిబ్రవరి 3వ తేదీతో ప్రచారం ముగియనుంది




ఢిల్లీ ఎన్నికల్లో గెలుపెవరిది. హోరా హోరీగా సాగుతున్న ఢిల్లీ సమరంలో విజయం ప్రతీ పార్టీకి ప్రతిష్టాత్మకంగా మారుతోంది. హర్యానా, మహారాష్ట్రలో విజయం సాధించిన బీజేపీ ఇక్కడ గెలిచి తమ హవా కొనసాగించాలని భావిస్తోంది. ఎలాగైనా అధికారం నిలబెట్టుకోవాలని కేజ్రీవాల్ అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు.

## 'ఫిబ్రవరి 5న ఆప్ పోతుంది.. బీజేపీ వస్తుంది'.. ఢిల్లీలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం




న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్రమోదీ ఢిల్లీ లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం మొదలుపెట్టారు. బుధవారం ఘోండా నియోజకవర్గం లో బీజేపీ శ్రేణులు ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీదే విజయమని చెప్పారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఆప్ సర్కారు పోయి, బీజేపీ సర్కారు వస్తుందని జోస్యం చెప్పారు. ఈ మాట తాను మాత్రమే చెప్పడం లేదని యావత్ ఢిల్లీ ప్రజలంతా అదే అంటున్నారని అన్నారు. ఢిల్లీ ప్రజలు ఇంటింటికి నల్లా నీళ్లు కావాలని, ట్యాంకర్ మాఫియా నుంచి విముక్తి కల్పించాలని కోరుకుంటున్నారని ప్రధాని చెప్పారు. గత 11 ఏళ్లుగా అధికారంలో ఉన్న ఆమ్‌ఆద్మీ పార్టీ వారి ఆశలను నెరవేర్చడంలో విఫలమైందని విమర్శించారు. మిగతా..2లో

# కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు

## మేము ఎక్కడైనా విఫలమవుతామేమోనని ఆశపడ్డారు




- హైదరాబాద్‌లో వ్యాపారంపై కొందరు దుష్ప్రచారం చేశారు
- అయినా..రూ.1.80లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు
- చేసుకున్నాం మేం భారీగా పెట్టుబడులు తేవడం చూసి
- కొందరికి కడుపుమంటగా ఉంది చాలా సంస్థలు
- తెలంగాణ పెవిలియన్‌కు వచ్చి ఒప్పందాలు చేసుకున్నాయి
- విదేశాలతో పోటీ పడే స్థితిలో హైదరాబాద్ ఉంది
- ఈ ప్రభుత్వం తెచ్చిన ఎనర్జీ పాలసీతోనే పెట్టుబడులు వచ్చాయి
- గత ప్రభుత్వ నేతలు ఇక్కడ కొల్లగొట్టి.. విదేశాలకు నిధులు
- తరలించారు దావోస్‌లో వాటినే తెలంగాణలో పెట్టుబడులుగా
- చూపించారు మీడియా సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ : గత ప్రభుత్వంలో ఇక్కడి నుంచి విదేశాలకు నిధులు తరలించారని సిఎం రేవంత్ ఆరోపించారు. ఇక్కడ కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారని ఆయన విమర్శించారు. తాము విఫలమైతే పైశాచిక ఆనందం పొందాలని కొందరు చూశారని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రా ష్ట్రంలో పెట్టుబడులు రాకుండా కొందరు కుట్రలు చేశారని, వాటిని తాము చేధించామని ఆయన పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయాంలో రాష్ట్ర ప్రభుత్వ సొమ్మును కొల్లగొట్టి లండన్‌లో పెట్టుబడులు పెడితే తాము ప్రజల కోసం విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకు వచ్చామని సిఎం చెప్పారు. ఫార్ము లా ఈ కార్ రేసు కేసులో ప్రజల సొమ్మును కొల్లగొట్టారని వారిపై కేసులు పెట్టారని, ప్రజల కోసం పెట్టుబడులు తెచ్చినందుకు ప్రజలు మమ్మల్ని అభినందిస్తున్నారని సిఎం చెప్పారు. తాము దావోస్‌కు వెళ్లింది పెట్టుబడులు తీసుకు రావడానికని, వాళ్లకు తమకు ఉన్న తేడా ఇదేనని ఆయన తెలిపారు.

## కుంభమేళా తొక్కిసలాటపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందన



మహా కుంభమేళాలో విషాదం

భారీ తొక్కిసలాటలో 15 మంది మృతి!

ఈ ఘటన తీవ్ర విచారం కలిగించిందన్న చంద్రబాబు

## రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ




- రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డుల అంశంపై లేఖ
- అర్హులందరికీ పథకాలు అందకపోవడం దారుణమని వ్యాఖ్య
- ఇచ్చిన వాగ్దానాలలో ఒక్కటీ అమలు కాలేదన్న బండి సంజయ్

## లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అందుకే అధికారంలోకి వచ్చింది: మమతా బెనర్జీ




- కాంగ్రెస్ వైఫల్యం కారణంగానే ఇండియా కూటమి ఓడిపోయిందన్న దీదీ
- నాయకత్వం కోసం కూటమిలోని అభ్యర్థులు పోటీకి దిగారన్న మమతా బెనర్జీ
- బీజేపీతో కాంగ్రెస్ రహస్య ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపణ

## కుంభమేళా తొక్కిసలాట ఘటనపై స్పందించిన రేవంత్ రెడ్డి, హరీశ్ రావు




- భక్తుల మృతి విచారకరమన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణ ప్రభుత్వం నుంచి అవసరమైన సాయం అందిస్తామన్న సీఎం
- తొక్కిసలాట ఘటన కలిచివేసిందన్న హరీశ్ రావు

హైదరాబాద్ : మహా కుంభమేళా తొక్కిసలాట ఘట నపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మా జీ మంత్రి హరీశ్ రావు తదితరులు స్పందించారు.

# రేవంత్ కేసీఆర్ - మరో సమరానికి సై..!!

## ఫిబ్రవరిలో స్థానిక ఎన్నికల నిర్వహణ పైన రేవంత్ కసరత్తు

- పంచాయతీల్లో ఏడాదిగా ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది
- స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం తర్జన భర్జన పడుతోంది
- ఇప్పటికే కమిషన్ నివేదికను సిద్ధం చేసింది
- ఎన్నికల సమరం తెలంగాణలో మరోసారి రాజకీయంగా ఉత్కంఠ
- మంత్రులు, అధికారులతో చర్చించిన తరువాత రిజర్వేషన్ల పైన తుది నిర్ణయం తీసుకోనున్నారు.
- ఆ తరువాతనే ఎన్నికల షెడ్యూల్ విడుదల



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ పైన సీఎం రేవంత్ ఫోకస్ చేసారు. ఫిబ్రవరి 1 నాటికి సర్పంచ్ ల పదవీ కాలం ముగిసిన ఏడాది పూర్తవుతుంది. పంచాయతీల్లో ఏడాదిగా ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతోంది. దీంతో, ఫిబ్రవరిలో స్థానిక ఎన్నికల నిర్వహణ పైన రేవంత్ కసరత్తు చేస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల అంశం కీలకంగా మారుతోంది. దీంతో ఎన్నికల పైన కీలక నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.

## మరో 5 ఏళ్లలో 100 ప్రయోగాలు?

# ఎందుకు వీలుకాదన్న ఇస్రో చీఫ్

మొదటి పేజి తరువాయి

మరో 100 ప్రయోగాలు చేపట్టేందుకు ఇస్రో సిద్ధంగా ఉన్నట్లు ఛైర్మెన్ వీ నారాయణన్ తెలిపారు. జీఎస్ఎల్వీ ఎఫ్-15 ఎన్వీఎస్-02 నావిగేషన్ శాటిలైట్ ప్రయోగంతో.. వంద మిషన్ల మైలురాయిని ఇస్రో చేరుకున్నది. ఈ నేపథ్యంలో ఇస్రో ఛైర్మెన్ మాట్లాడుతూ.. మరో అయిదేళ్లలో 200 మార్క్‌ను అందుకోనున్నట్లు ఆయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. రాబోయే అయిదేళ్లలో వంద ప్రయోగాలు చేపట్టవచ్చా అని వేసిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. మీరు సరైన ప్రశ్నే అడిగారని, అది సాధ్యమే అని ఇస్రో ఛైర్మెన్ వీ నారాయణన్ తెలిపారు. గడిచిన 46 ఏళ్లలో.. 548 శాటిలైట్లను కక్ష్యలోకి పంపింది ఇస్రో. దీనితో పాటు 120 టన్నుల పేలోడ్ పంపించింది. దీంట్లో 433 విదేశీ శాటిలైట్లకు చెందిన 23 టన్నుల పేలోడ్ కూడా ఉన్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు. నాసాతో సాగుతున్న సహకారంపై ఆయన మాట్లాడుతూ.. త్వరలో నిసార్ మిషన్ చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఎన్జీఎల్వీ ప్రాజెక్టు కూడా ఉన్నట్లు ఆయన చెప్పారు. సింథటిక్ అపర్చర్ రేడార్ శాటిలైట్ మిషన్ ప్రయోగంలో రెండు రేడార్లు ఉంటాయి. ఎల్ బ్యాండ్ రేడార్‌ను ఇస్రో, ఎస్ బ్యాండ్ రేడాను నాసా జేపీఎల్ అభివృద్ధి చేయనున్నాయి. బెంగుళూరులోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో దీన్ని డెవలప్ చేస్తున్నారు. ప్రస్తుతం భారత్‌కు నాలుగు రకాల నావిగేషన్ శాటిలైట్లు అందుబాటులో ఉన్నాయని, ఇవాళ జరిగిన ప్రయోగం అయిదోది అని, మరో మూడింటికి ఆమోదం వచ్చిందన్నారు. మరో అయిదారు నెలల్లో నావిగేషన్ శాటిలైట్‌ను ప్రయోగించనున్నట్లు ఇస్రో ఛైర్మెన్ నారాయణన్ తెలిపారు. తమిళనాడులోని కులశేఖరపట్టణం నుంచి చేపట్టబోయే రాకెట్ ప్రయోగాల గురించి మాట్లాడుతూ.. అక్కడ బిల్డింగ్ నిర్మాణాలు పూర్తి కావడానికి మరో రెండేళ్లు పడుతుందన్నారు. నిర్మాణాలు పూర్తి అయిన తర్వాత అక్కడి నుంచి కూడా ప్రయోగాలు చేపట్టనున్నట్లు ఇస్రో చీఫ్ వెల్లడించారు. నెక్స్ట్ జనరేషన్ లాంచ్ వెహికిల్స్(ఎన్‌జీఎల్వీ)ను ప్రయోగించేందుకు నిర్మాణం చేపట్టాలని కేంద్రం నుంచి ఇస్రోకు అనుమతులు వచ్చినట్లు నారాయణన్ తెలిపారు. ఎన్జీఎల్వీ రాకెట్లు భూకక్ష్యలోకి 20 టన్నుల పేలోడ్ మోసుకెళ్లగలవు. జియోస్టేషనరీ ఆర్బిట్‌లోకి 10 టన్నుల బరువు మోసుకెళ్తాయి. ఇలాంటి రాకెట్లకు ఎక్కువ డిమాండ్ ఉన్నట్లు చెప్పారు. ఎన్జీఎల్వీ రాకెట్లను శ్రీహరికోటలో నిర్మిస్తున్న మూడవ లాంచ్ ప్యాండ్ నుంచి ప్రయోగించనున్నట్లు తెలిపారు. చంద్రయాన్ 4, 5 మిషన్ల కోసం ఎన్జీఎల్వీ రాకెట్లను వాడనున్నట్లు చెప్పారు. గగన్‌యాన్1 మిషన్ కోసం ప్రస్తుతం ప్రిపరేషన్ జోరుగా సాగుతున్నట్లు ఇస్రో చీఫ్ తెలిపారు.

## అప్పట్లో పుతిన్ ను చంపేందుకు ప్రయత్నించారు..

# బైడెన్ ప్రభుత్వంపై సంచలన ఆరోపణలు

న్యూఢిల్లీ : అమెరికా తాజా మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హయాంలో రష్యా ప్రెసిడెంట్ వ్లాదిమిర్ పుతిన్ హత్యకు కుట్ర జరిగిందని రాజకీయ విశ్లేషకుడు, ఫాక్స్ న్యూస్ మాజీ యాంకర్ టకర్ కార్ల్ సన్ సంచలన ఆరోపణలు చేశారు. బైడెన్ ప్రభుత్వ యంత్రాంగం పుతిన్ ను మట్టుబెట్టడానికి ప్రయత్నించిందని ఆరోపించారు. ఈమేరకు ప్రముఖ జర్నలిస్ట్ మాట్ తైబీతో నిర్వహించిన పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలో ఈ విషయం వెల్లడించారు. మూడో ప్రపంచ యుద్ధం మొదలయ్యేలా చేయడమే లక్ష్యంగా బైడెన్ యంత్రాంగం పలు కుట్రలు చేసిందని చెప్పారు. ప్రపంచాన్ని యుద్ధంవైపు నడిపించే వ్యక్తులకు అమెరికా మాజీ విదేశాంగ మంత్రి టోనీ బ్లింకెన్ చక్కని ఉదాహరణ అని అన్నారు. అయితే, తన ఆరోపణలకు విశ్వసనీయమైన, నమ్మదగ్గ ఆధారాలు లేవని కార్ల్ సన్ కూడా అంగీకరించారు. అయినప్పటికీ బైడెన్ అడ్మినిస్ట్రేషన్ పై కార్ల్ సన్ వ్యాఖ్యలు రాజకీయవర్గాల్లో సంచలనంగా మారాయి. కాగా, ఫాక్స్ న్యూస్ యాంకర్ గా పేరొందిన కార్ల్ సన్ 2023లో ఆ సంస్థ నుంచి బయటకు వచ్చేశారు. ప్రస్తుతం 'ది టకర్ కార్ల్ సన్ షో' పేరుతో పాడ్ కాస్ట్ చేస్తూ అమెరికాతో పాటు ప్రపంచ రాజకీయాలపై తన విశ్లేషణలను శ్రోతలకు వెల్లడిస్తున్నారు. కాగా, కార్ల్ సన్ ఆరోపణలపై బైడెన్ అడ్మినిస్ట్రేషన్ ఇప్పటి వరకు స్పందించలేదు. రష్యా అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ ఈ ఆరోపణలపై స్పందిస్తూ.. ప్రెసిడెంట్ పుతిన్ కు రష్యన్ స్పెషల్ సర్వీస్ పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేసిందని చెప్పారు. సెక్యూరిటీ ఏర్పాట్లకు సంబంధించి ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన మార్పులు చేస్తోందని వివరించారు.

## చాలా బాధాకరం.. మహా కుంభమేళాలో

## తొక్కిసలాట ఘటనపై ప్రధాని మోదీ భావోద్వేగం..

మొదటి పేజి తరువాయి

కానీ పదుల సంఖ్యలో భక్తులు గాయపడ్డారు.. వివిధ ఆస్పత్రుల్లో పదుల సంఖ్యలో బాధితులు చికిత్స పొందుతున్నారు. మహాకుంభ్ సంగం ఘాట్ వద్ద జరిగిన తొక్కిసలాటలో 17 మంది వరకు మృతి చెందినట్లు సమాచారం.. అర్ధరాత్రి తర్వాత.. సంగం ఘాట్ దగ్గర విపరీతమైన రద్దీతో క్యూలైన్‌లో ఒక్కసారిగా తోపులాట జరిగింది.. బారికేడ్ విరగడంతో పక్కనే నిద్రిస్తున్నవారిపై జనం పడిపోయారు. తొక్కిసలాట, హాహాకారాలతో భయానక పరిస్థితులు ఏర్పడ్డాయి.. సెక్టార్-4లో తెల్లవారు జామున ఒంటి గంట 30 నిమిషాలకు తొక్కిసలాట జరిగింది. స్వరూప్ రాణి ఆసుపత్రికి మృతదేహాలను తరలించారు. మృతుల్లో పిల్లలు, మహిళలే ఎక్కువ మంది ఉన్నట్లు తెలుస్తోంది. అయితే మృతుల సంఖ్యపై మాత్రం యూపీ సర్కార్ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.. ప్రయాగ్‌రాజ్ తొక్కిసలాటపై ప్రధాని మోదీ ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.. ఉదయం నుంచి యూపీ సీఎం యోగితో 4 సార్లు మాట్లాడారు ప్రధాని మోదీ.. సహాయ చర్యలు, వైద్య సేవలపై ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు.. ఈ తరుణంలో తొక్కిసలాట ఘటన చాలా బాధకరం అంటూ ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. ప్రయాగ్‌రాజ్‌లో తొక్కిసలాట ఘటన, ప్రస్తుత పరిణామాలపై ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. కుంభమేళాలో జరిగిన దుర్ఘటన బాధాకరం అంటూ పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన భక్తులకు తన సంతాపం తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని చెప్పారు. బాధితులకు సాధ్యమైనంతగా అధికార యంత్రాంగం సాయం చేస్తోందన్నారు.యూపీ సీఎం యోగితో మాట్లాడుతున్నానని మోదీ చెప్పారు.

ప్రధాని మోదీ ట్వీట్..

కేంద్ర హోంమంత్రి అమిత్ షా సైతం సీఎం యోగితో మాట్లాడారు.. కేంద్రం నుంచి అవసరమైన సాయం అందిస్తామని అమిత్‌షా ప్రకటించారు. మౌని అమావస్య సందర్భంగా, ప్రయాగ్‌రాజ్‌లో జరిగిన తొక్కిసలాట దేశాన్ని కలచివేసింది. అక్కడి దృశ్యాలు షాకింగ్‌గా ఉన్నాయి. ఈ ఘటన అనంతరం భారీగా బలగాలను మోహరించారు..

## తెలుగు రాష్ట్రాల్లో మోగిన

## ఎమ్మెల్సీ ఎన్నికల నగారా.. ఫలితాలు ఎప్పుడంటే?

అమరావతి : తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మెల్సీ ఎన్నికలకు నగారా మోగింది. ఒక గ్రాడ్యుయేట్, రెండు టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాలకు ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటించింది. ఫిబ్రవరి 3న ఎన్నికల నిర్వహణకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు వెల్లడించింది. ఫిబ్రవరి 3 నుంచి 10 వరకూ ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించనున్నారు. ఫిబ్రవరి 11న స్క్రూటినీ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. నామినేషన్ ఉపసంహరణకు ఫిబ్రవరి 13 చివరి తేదీగా ఎన్నికల సంఘం పేర్కొంది. కాగా, ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించి మార్చి 3న ఫలితాలు వెల్లడించనున్నట్లు ప్రకటించింది. కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్నికల కోసం షెడ్యూల్ విడుదల చేశారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం షెడ్యూల్ రిలీజ్ అయ్యింది. కాగా, ఖాళీ కానున్న ఈ మూడు స్థానాలకు ప్రస్తుతం జీవన్ రెడ్డి, కూర రఘోత్తమ్ రెడ్డి, అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఇక, ఆంధ్రప్రదేశ్ విషయానికి వస్తే రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు షెడ్యూల్ విడుదల అయ్యింది. ఫిబ్రవరి 27న ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. ఈ మేరకు ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు పేర్కొంది. ఫిబ్రవరి 27న ఎన్నికలు నిర్వహించి మార్చి 3న ఓట్ల లెక్కింపు చేయనున్నట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. నోటిఫికేషన్ విడుదలైన తక్షణమే ఎన్నికలు జరగనున్న జిల్లాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని ఎలెక్షన్ కమిషన్ ప్రకటన జారీ చేసింది.

## 'ఫిబ్రవరి 5న ఆప్ పోతుంది.. బీజేపీ వస్తుంది'..

# ఢిల్లీలో ప్రధాని మోదీ ఎన్నికల ప్రచారం

మొదటి పేజి తరువాయి



ఆప్ అబద్ధపు హామీలను ఇప్పుడు ఢిల్లీ ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వారంతా డబుల్ ఇంజిన్ ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారని ఈ సభకు హాజరైన జన సంఖ్యే చెబుతోందని అన్నారు. ఢిల్లీ బీజేపీ విడుదల చేసిన మ్యానిఫెస్టోను ప్రధాని మెచ్చుకున్నారు. అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించేలా మ్యానిఫెస్టో ఉన్నదని అన్నారు. 21వ శతాబ్దంలో ఢిల్లీని కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు, ఆప్ 11 ఏళ్లు పాలించాయని.. అయినా ఢిల్లీ ప్రజల బతుకుల్లో చెప్పుకోదగ్గ మార్పులు రాలేదని ప్రధాని మోదీ విమర్శించారు. నిత్యం ట్రాఫిక్ జామ్‌లు, పేలవమైన మౌలిక సదుపాయాలు, డ్రైనేజీ వ్యవస్థ, కాలుష్యం, మురుగునీరు తదితర సమస్యలు ఢిల్లీ ప్రజలను వేధిస్తున్నాయని అన్నారు. కాగా దాదాపు 27 ఏళ్లుగా ఢిల్లీలో అధికారానికి దూరమైన బీజేపీ.. ఈసారి కచ్చితంగా అధికారంలోకి రావాలని పట్టుదలగా ఉన్నది. అదే సమయంలో కాంగ్రెస్ కూడా పూర్వవైభవాన్ని సంతరించుకునేందుకు ప్రయత్నిస్తోంది. మళ్లీ అధికారం తమదేనని ఆప్ కూడా ధీమాతో ఉంది.

# కొల్లగొట్టిన సొమ్మునే విదేశీ పెట్టుబడులుగా చూపారు

మొదటి పేజి తరువాయి



సంస్థలు ఎక్కడివైనా వారి దగ్గర ఉన్న డబ్బులను మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా అంతిమంగా రాష్ట్రంలో పరిశ్రమలు, యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలన్నది తమ ఉద్దేశమని సిఎం అన్నారు. దావోస్ పెట్టుబడులకు సంబంధించి సిఎం రేవంత్‌రెడ్డి సచివాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ మాట్లాడుతూ పెట్టుబడులు పెట్టే సంస్థలకు అవసరమైన భూ కేటాయింపులు చేసి అన్ని రకాలుగా ఆ సంస్థలను ప్రోత్సహిస్తామన్నారు. మనందరం కలిసి కష్టపడితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు.

విదేశాల్లో పెట్టుబడులపై వివరాలు ఇస్తా...

రాష్ట్రాన్ని వన్ ట్రిలియన్ ఎకానమీగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజల సొమ్ముతో విదేశాల్లో పెట్టుబడులు పెట్టారని, ఏ సంస్థల్లో ఆ పెట్టుబడులు పెట్టారో వాటి వివరాలు ఇస్తామని ఆయన సిఎం పేర్కొన్నారు. తాము కంపెనీల కార్యాలయాల వద్దకు వెళ్లలేదని ముఖ్యమంత్రి తెలిపారు. కంపెనీల యాజమాన్యాలే దావోస్‌కు వచ్చి ఈ ఒప్పందాలు కుదుర్చుకున్నాయని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తాము ఒప్పందం కుదుర్చుకున్న కంపెనీల జాబితా ఇస్తామని ఆయన పేర్కొన్నారు. కంపెనీల వద్దకు వెళ్లి ఎవరైనా చెక్ చేసుకోవచ్చని, పెట్టుబడులు స్వాగతించక పోయినా అక్కసు ఎందుకని ప్రతిపక్షాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడి సంస్థలను విదేశాలకు తీసుకువెళ్లి పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకొని ప్రచారం చేసుకుంటున్నారని కిషన్ రెడ్డి, కెటిఆర్ చేసిన విమర్శలపై సిఎం స్పందిస్తూ మహారాష్ట్రకు చెందిన రిలయన్స్ సంస్థతో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దావోస్‌లో మూడు లక్షల కోట్లతో ఒప్పందం చేసుకున్నారని దీనిపై కిషన్ రెడ్డి ఎందుకు స్పందించడం లేదని సిఎం ప్రశ్నించారు.

రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారం చేస్తున్నారు..

రాష్ట్ర అభివృద్ధిపై దుష్ప్రచారం చేస్తున్నారని సిఎం రేవంత్ మండిపడ్డారు. విదేశాల నుంచి పెట్టుబడులు తీసుకురావాలన్నదే తమ ప్రయత్నమని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. దావోస్ పర్యటనతో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబడులను పెట్టేలా మన రాష్ట్రం ఆకర్షించగలిగిందని ఆయన చెప్పుకొచ్చారు. ఇది నిరంతర ప్రక్రియగా ఆయన అభివర్ణించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన సంస్థలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఇది తమ ప్రభుత్వం సాధించిన కీలక విజయమని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రాజకీయంగా విభేదించినా రాష్ట్ర అభివృద్ధి విషయంలో రాజకీయ వివాదాలకు వెళ్లొద్దని ఆయన హితవు పలికారు.

ఎనర్జీ పాలసీతోనే రాష్ట్రంలో పెట్టుబడులు

ఇతర రాష్ట్రాల కంటే గొప్పగా పెట్టుబడులు సాధించామని సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. అసూయతోనే వారు మమ్మల్ని అభినందించడం లేదన్నారు. భారీ పెట్టుబడులు తీసుకురావడం చూసి కొందరికి కడుపుమంటగా ఉందన్నారు. ప్రతిపక్షంలో ఉన్న ఓ నేత అటెన్షన్ డిజార్డర్‌తో బాధపడుతున్నారని సిఎం రేవంత్ ఎద్దేవా చేశారు. చాలా సంస్థలు మన పెవిలియన్‌కు వచ్చి ఒప్పందాలు చేసుకున్నాయన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఈ స్థాయిలో పెట్టుబడులు రాలేదన్న అక్కసుతో ఉన్నారని సిఎం రేవంత్ తెలిపారు. ఎనర్జీ పాలసీతోనే రాష్ట్రంలో పెట్టుబడులు పెరిగాయన్నారు. అంతర్జాతీయ సంస్థలను హైదరాబాద్‌కు తీసుకువచ్చేందుకు దావోస్ వెళ్లామని, ప్రపంచ ఆర్థిక సదస్సులో భారీగా పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకున్నామన్నారు. తెలంగాణలో పెట్టుబడులపై కొందరు దుష్ప్రచారం చేశారని,కానీ, ఇన్వెస్టర్లు తమపై పూర్తి విశ్వాసం ఉంచారన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై నమ్మకం ఉంచుతూ భారీ పెట్టుబడులతో వ్యాపారవేత్తలు ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. తలసరి ఆదాయంలో తెలంగాణ అగ్రస్థానంలో ఉందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రానికి రికార్డు స్థాయిలో పెట్టుబడులు రావడం తమ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో అతిపెద్ద విజయమన్నారు. పెట్టుబడులు తీసుకురావడం కొత్తేమీ కాదని గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాల్లో కూడా భారీగా పెట్టుబడులు వచ్చాయని ఆయన గుర్తు చేశారు. 2004- నుంచి 2014 వరకు అప్పుడు తీసుకున్న నిర్ణయాల మేరకు పెట్టుబడులు వచ్చాయన్నారు. నాడు ప్రధాని పివి సరళీకృత ఆర్థిక విధానాలు తీసుకువచ్చారని, ప్రపంచానికి ఒక బలమైన విశ్వాసాన్ని కాంగ్రెస్ నాయకత్వం చూపిందని సిఎం రేవంత్ తెలిపారు. రాజకీయంగా విధానాలను విభేదించినా సరే కానీ, రాష్ట్ర ప్రజయోనాల విషయంలో రాజకీయాలు చేస్తే ఉపేక్షించబోమని ఆయన హెచ్చరించారు.

స్కిల్ డెవలప్‌మెంట్ కోసం సింగపూర్ ప్రభుత్వంతో ఎంఓయూ

స్కిల్ డెవలప్‌మెంట్ వర్సిటీ కోసం సింగపూర్ ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకున్నామని, ఇదో అద్భుత పరిణామమని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. యువతలో సాంకేతిక నైపుణ్యాలు పెంచి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సిఎం హామీ ఇచ్చారు. సింగపూర్ ఆధ్వర్యంలో నడుస్తున్న ఐటీఈ సంస్థతో ఒప్పందాలు చేసుకున్నామని ఆయన తెలిపారు. ఇది భవిష్యత్‌లో మన సాంకేతికను పెంపొందించడానికి ఉపయోగపడుతుందని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆ బానిస సంకెళ్లను తెంచుకోవాలి..

ఫార్ములా ఈ కార్ రేస్ కేసులో సిఎం రేవంత్ రెడ్డి అనాలోచిత చర్యల వల్ల రాష్ట్రానికి నష్టం జరుగుతుందని సిఎంపై కేసు నమోదు చేసి విచారించాలని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేయడంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. ఫిర్యాదు చేసిన వ్యక్తి బానిస మనస్తత్వం, ఆలోచన విధానం అందరికీ తెలుసన్నారు. ఏదో ఒక రోజు ఆ బానిస సంకెళ్లను తెంచుకోవాలని కోరుకుంటున్నానని సిఎం రేవంత్ తెలిపారు.

రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు: మంత్రి దుద్దిళ్ల

దావోస్ పర్యటనలో గతేడాది కంటే నాలుగు రేట్లు ఎక్కువ పెట్టుబడులు వచ్చాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. రాష్ట్ర ప్రజలు, యువతకు మేలు చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని ఆయన చెప్పారు. ఎన్ని విమర్శలు చేసినా వాటిని సలహా లాగే తీసుకున్నామన్నారు. సింగపూర్ ప్రభుత్వంతో కలిసి పనిచేయాలని నిర్ణయించామన్నారు. సాంకేతిక నైపుణ్యం, విద్యార్థుల బదిలీ బరిగేలా ఒప్పందం చేసుకున్నామని ఆయన చెప్పారు. రూ.450 కోట్లతో స్కిల్ సెంటర్ ఏర్పాటుకు క్యాపిటలాండ్ ముందుకు వచ్చిందని ఆయన చెప్పుకొచ్చారు. స్విట్జర్లాండ్‌కు చెందిన యూబిఎస్, మల్టీవాక్ గ్రూప్‌తో ఒప్పందాలు చేసుకున్నామని ఆయన వివరించారు. దావోస్ పర్యటనలో రూ.1.80 లక్షల కోట్ల పెట్టుబ డులు సాధించామని ఆయన ఉద్ఘాటించారు. వన్ ట్రిలియన్ ఎకానమీ దిశగా అడుగుపడిందన్నారు. మూసీ పునరుజ్జీవం, యువతకు ఉపాధిపై దృష్టి పెట్టామని ఆయన తెలిపారు. మూసీని ప్రక్షాళన చేసి ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందిస్తామన్నారు. హైదరాబాద్ అంటేనే బిజినెస్ అనే బ్రాండ్ ఏర్పడిందని ఆయన చెప్పుకొచ్చారు. సాంకేతిక నైపుణ్యాలకు హైదరాబాద్‌ను కేంద్రంగా మారుస్తామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

సింగపూర్ సంస్థలతో చేసిన చర్చలు

సింగపూర్‌కు చెందిన ఇద్దరు మంత్రులను కలిశామని, మూసీ ప్రక్షాళన, నిరుద్యోగుల నైపుణ్యం పెంచే అంశాలపై ముఖ్యమంత్రి సింగపూర్ మంత్రులతో చర్చించారని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. సింగపూర్ మంత్రులు కూడా తమ సహకారం అందిస్తామన్నారని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. సింగపూర్ రివర్ చిన్నదే కానీ, నదిని ప్రక్షాళన చేస్తే అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేశారని మంత్రి పేర్కొన్నారు. ప్రజలకు క్వాలిటీ లైఫ్ అందించాలన్నదే తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. దావోస్‌లో రూ.1,79,950 కోట్లు, జురిక్‌లో సుమారుగా రూ.3వేల కోట్ల పైచిలుకు పెట్టుబడులు వచ్చాయని, మొత్తంగా రూ. 1,82,800 కోట్ల పెట్టుబడులు రాగా, 51,400 కొత్త ఉద్యోగాలు ఈ పెట్టుబడుల వల్ల వస్తాయని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

## కుంభమేళా తొక్కిసలాటపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందన

అమరావతి : ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న అతి పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం మహా కుంభమేళాలో విషాద ఘటన చోటుచేసుకోవడం తెలిసిందే. గత అర్ధరాత్రి తర్వాత జరిగిన తొక్కిసలాటలో దాదాపు 15 మంది వరకు మృతి చెందినట్టు తెలుస్తోంది. ఈ దిగ్భ్రాంతికర ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు స్పందించారు. ప్రయాగరాజ్ మహా కుంభమేళాలో విషాదకర రీతిలో తొక్కిసలాట తీవ్ర విచారాన్ని కలిగించిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నానని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో వారికి భగవంతుడు మనోధైర్యాన్ని అందించాలని ప్రార్థిస్తున్నానని చంద్రబాబు ట్వీట్ చేశారు. తొక్కిసలాటలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నానని తెలిపారు.

## రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ రాశారు. రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డుల అంశంపై ఈ లేఖ రాశారు. అర్హులందరికీ పథకాలు అందకపోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70 లక్షల మంది రైతులు ఉంటే, ఇప్పటి వరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 10 లక్షల మంది వరకు వ్యవసాయ కూలీలు ఉన్నారని, కానీ 9 లక్షల 79 వేల మంది ఖాతాల్లో ఇప్పటిదాకా డబ్బులు వేయలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని అర్హులందరికీ రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులు వెంటనే మంజూరు చేయాలని ఆ లేఖలో బండి సంజయ్ కోరారు. జనవరి 26 నుంచి నాలుగు పథకాలను అమలు చేస్తామని ప్రకటించిన ప్రభుత్వం, కనీసం మూడు శాతం మందికి కూడా ఇప్పటివరకు ఇవ్వలేదని ఆయన అన్నారు. ఇచ్చిన వాగ్దానాలలో ఏ ఒక్కటీ పూర్తిగా అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రంలో 12,991 గ్రామ పంచాయతీలు ఉండగా, మండలానికి ఒక్కో గ్రామం చొప్పున 561 గ్రామాలకు మాత్రమే పథకాలను మంజూరు చేయడం విస్మయం కలిగిస్తోందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు ఇస్తామని ప్రకటించి, నిన్నటి వరకు 42,267 మందిని మాత్రమే గుర్తించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా 40 లక్షలమంది పేదలు ఇళ్లకు అర్హులని ప్రభుత్వం గుర్తించిందని, కానీ ఇప్పటివరకు 72 వేల మందికి మాత్రమే ఇళ్లను మంజూరు చేయడం సరికాదని పేర్కొన్నారు.

## లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ అందుకే

## అధికారంలోకి వచ్చింది: మమతా బెనర్జీ

న్యూఢిల్లీ : గత లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యం కారణంగానే ఇండియా కూటమికి అధికారం దక్కకుండా పోయిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. తద్వారా బీజేపీ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్సే కారణమని పేర్కొన్నారు. అంతర్జాతీయ పుస్తక ప్రదర్శన సందర్భంగా తాను రాసిన మూడు పుస్తకాలను మమతా బెనర్జీ విడుదల చేశారు. ఇందులో 2024 లోక్ సభ ఎన్నికల ఫలితాలపై లోతైన విశ్లేషణ చేశారు. బీజేపీ గెలుపునకు కాంగ్రెస్ కారణమని అందులో పేర్కొన్నారు. కేంద్రంలోని ఎన్డీయే ఓటమి లక్ష్యంగా ప్రతిపక్షాలన్నీ ఓ కూటమిగా ఏర్పడ్డాయని, అన్ని కార్యక్రమాలను ఉమ్మడిగా ముందుకు తీసుకువెళ్లామని అందులో పేర్కొన్నారు. కానీ నాయకత్వం కోసం కూటమిలోని అభ్యర్థులు పరస్పరం పోటీకి దిగారని రాసుకొచ్చారు. తృణమూల్ కాంగ్రెస్ శాయశక్తులా పనిచేసినప్పటికీ కాంగ్రెస్ వైఫల్యం కారణంగా ఇండియా కూటమికి గెలుపు దక్కకుండా పోయిందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఎక్కువ సీట్లు రావడానికి కూడా మిత్రపక్షాలే కారణమన్నారు. ఇండియా కూటమికి కూడా ఎక్కువగా మద్దతు రావడానికి తృణమూల్ కాంగ్రెస్ కారణమన్నారు. బెంగాల్‌లో తమ ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాల ఫలితంగా ప్రజామద్దతు లభించిందన్నారు. బెంగాల్‌లో సీపీఎం నేతృత్వంలోని వామపక్షాలతో కాంగ్రెస్ సీట్ల పంపకాల ఒప్పందం చేసుకుందని, తమ పార్టీకి వ్యతిరేకంగా తీవ్రంగా పని చేసిందన్నారు. బీజేపీతోనూ రహస్య ఒప్పందం కుదుర్చుకుందని ఆరోపించారు.

## కుంభమేళా తొక్కిసలాట ఘటనపై

## స్పందించిన రేవంత్ రెడ్డి, హరీశ్ రావు

మొదటి పేజి తరువాయి

తొక్కిసలాట ఘటనలో పదిహేను మంది మృత్యువాత పడ్డారని, మరికొంతమంది గాయపడ్డారని తెలిసిందని, ఇది విచారకర విషయమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని వివరించారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ విషాద ఘటన కారణంగా మృతి చెందిన, గాయపడిన వారి కుటుంబాలను ఆదుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం నుంచి అవసరమైన సాయం అందిస్తామన్నారు.

**తొక్కిసలాట ఘటన కలచివేసింది: హరీశ్ రావు**

ప్రయాగ్‌రాజ్‌లోని మహా కుంభమేళాలో తొక్కిసలాట జరిగి పదుల సంఖ్యలో భక్తులు ప్రాణాలు కోల్పోయిన ఘటన కలచివేసిందని మాజీ మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆప్తులను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న వారిని కేంద్ర, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలన్నారు. క్షతగాత్రులకు మంచి వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# రేవంత్ కేసీఆర్ - మరో సమరానికి సై..!!

మొదటి పేజి తరువాయి

రేవంత్ సమావేశం తెలంగాణలో స్థానిక ఎన్నికల సమరం మొదలవుతోంది. అయితే, ముహూర్తం పైన ఈ రోజు స్పష్ట త వచ్చే అవకాశం కనిపిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ మంత్రులు, అధికారులతో కీలక సమావేశం నిర్వహిస్తున్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై ప్రభుత్వం తర్జన భర్జన పడుతోంది. దీంతో, బీసీ డెడికేషన్ కమిషన్ నివేదిక కోసం ప్రభుత్వం ఎదురుచూస్తోంది. ఇప్పటికే కమిషన్ నివేదికను సిద్ధం చేసింది. సమావేశంలో ఈ నివేదిక ప్రభుత్వానికి సమర్పించే అవకాశం కనిపిస్తోంది. మంత్రులు, అధికారులతో చర్చించిన తరువాత రిజర్వేషన్ల పైన తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఆ తరువాతనే ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్నట్లు సమాచారం. తాజాగా పార్టీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు స్పష్టం చేసారు. అయితే, ఫిబ్రవరిలోనే ఈ ఎన్నికలు ఉంటాయనే చర్చ మొదలైంది. కానీ, సాంకేతికంగా ఉన్న సమస్యల పైనా ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇదే సమయంలో పరీక్షల అంశం కూడా కీలకంగా మారుతోంది. మార్చి 21 నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమై ఏప్రిల్ 4 వరకు కొనసాగుతాయి. ఆ తర్వాత ఏప్రిల్‌లో ఇంటర్, డిగ్రీ పరీక్షలు, మే నెలలో వివిధ ప్రవేశ పరీక్షలు ఉన్నాయి. ఆ తరువాత వేసవిలో వచ్చే సహజమైన సమస్యలు ఎన్నికల నిర్వహణ.. ఫలితాల పైన ప్రభావం చూపే అవకాశం ఉంది. నీటి ఎద్దడి, విద్యుత్ కోతలు వంటివి ప్రతిపక్షాలకు అవకాశం మారే ఛాన్స్ ఉంటుందనే అంచనాలు ఉన్నాయి. ఎన్నికల సమరం దీంతో, ఫిబ్రవరిలోనే ఎన్నికలకు వెళ్తారా.. లేక జూన్ తరువాత నిర్వహిస్తారా అనేది ఈ భేటీలో స్పష్టత వచ్చే ఛాన్స్ ఉంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు.. తాజాగా నాలుగు పథకాలను అమలు చేయటం ప్రారంభించటంతో ప్రస్తుత గ్రామీణ వాతావరణం రాజకీయంగా తమకు అనుకూలంగా ఉందనే అంచనాల్లో కాంగ్రెస్ నేతలు ఉన్నారు. దీంతో, ఎన్నికలకు సిద్ధం అవుతున్నారు. అదే సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పైన గ్రామీణ ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. వచ్చే అన్ని ఎన్నికల్లోనూ సత్తా చాటాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోంది. దీంతో, ఇప్పుడు ఎన్నికల సమరం తెలంగాణలో మరోసారి రాజకీయంగా ఉత్కంఠ పెంచుతోంది.

# ఢిల్లీలో గెలుపు వారిదే - తేల్చేసిన ప్రముఖ సర్వే..!!

మొదటి పేజి తరువాయి



కాంగ్రెస్ పోరాటం చేస్తున్నా.. క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అంత అనుకూలంగా కనిపించటం లేదు. తొలుత త్రిముఖ పోటీగా భావించినా.. ఇప్పుడు రెండు పార్టీల మధ్యే పోటీగా మారుతోంది. తాజాగా సర్వే సంస్థలు గెలుపు అవకాశాలతో పాటుగా.. పార్టీల పరిస్థితి పై ఆసక్తి కర అంశాలు వెల్లడించాయి. హోరా హోరీ పోరు ఢిల్లీలో ఎన్నికలపై సర్వే సంస్థలు రంగంలోకి దిగాయి. ప్రీ పోల్ సర్వేలతో ఓటర్ల మూడ్ గుర్తించే పని ప్రారంభించాయి. ఫిబ్రవరి 3వ తేదీతో ప్రచారం ముగియనుంది. ఇప్పటికే మూడు ప్రధాన పార్టీలు తమ మేనిఫెస్టోలను ప్రకటించాయి. హామీలను గుప్పించాయి. ప్రధాని మోదీ ఢిల్లీలో ప్రచారానికి దిగుతున్నారు. మోదీ ప్రచారం పైన బీజేపీ భారీ ఆశలు పెట్టుకుంది. అటు కేజ్రీవాల్ ప్రతీ వర్గాన్ని ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. కాంగ్రెస్ అధినాయకత్వం ఆశించిన చొరవ చూపించటం లేదు. రాష్ట్ర స్థాయి నాయకత్వమే ప్రచార బాధ్యతలు తీసుకుంది. ఈ సమయం లోనే సర్వే సంస్థలు ఢిల్లీ ప్రజల మూడ్ ను వెల్లడిస్తున్నాయి. సర్వేలో తేలిందేంటి ఢిల్లీ ఎన్నికల్లో సగానికి పైగా ఓటర్లలో మహిళలే ఉన్నారు. ఎస్సీ ఓటింగ్ డిసైడింగ్ ఫ్యాక్టర్ గా మారుతోంది. దీంతో, మహిళలను ఆకట్టుకునేందుకు మూడు పార్టీలు తమ హామీల్లో ప్రాధాన్యత ఇచ్చాయి. కాగా, తాజా సర్వేల్లో మహిళా ఓటర్ల మద్దతు పైన తమ సర్వే అంచనాలను వెల్లడిం చాయి. నేషనల్ కాన్ఫెడరేషన్ ఆఫ్? దళిత్ అండ్ ఆదివాసీ ఆర్గనైజేషన్ - ది కన్వర్జెంట్ మీడియా సంయుక్తంగా జరిపిన సర్వేలో ఆసక్తి కర అంశాలు బయటకు వచ్చాయి. ఢిల్లీ ఎన్నికల్లో మెజార్టీ దళిత ఓటింగ్ ఆప్ వైపు మొగ్గు చూపుతున్నట్లు వెల్లడించారు. అదే విధంగా 44 శాతం మంది మహిళలు సైతం ఆప్ వైపే మద్దతుగా నిలుస్తున్నారని అంచనాలను వెల్లడించింది. మారుతున్న లెక్కలు దళిత ఓటింగ్ లో ఆప్ కు 35 స్థానాల్లో.. బీజేపీ 28, కాంగ్రెస్ 7 స్థానాల్లో మెజార్టీ సాధించే అవకాశం ఉందని అభిప్రాయపడింది. ఢిల్లీలో 12 ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఇక్కడ బీజేపీ ఈ సారి ఎస్సీ మోర్చా నేతలను ప్రచార బరిలోకి దించింది. ఇక, సామాజిక - స్థానిక అంశాలే ప్రధాన అస్త్రాలుగా పార్టీలు ప్రచారంలో కొత్త టర్న్ తీసుకున్నారు. ప్రచారం ఫిబ్రవరి 3న సాయంత్రం ముగియనుంది. దీంతో, ప్రత్యర్థుల వ్యూహాలకు ధీటుగా పార్టీలు కొత్త ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. రోజు రోజుకీ మారుతున్న లెక్కలతో ఢిల్లీ అసెంబ్లీ సమరం మరింత ఉత్కంఠ పెంచుతోంది.

# కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి గారి దృష్టికి తీసుకెళ్తా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ



నూజివీడు ప్రతినిధి, జనవరి 29. (శుభోదయం న్యూస్):కొల్లేరు ప్రాంతంలో ఎన్నో ఏళ్లుగా జీవనం సాగిస్తున్న ప్రజల సమస్యలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి గారి దృష్టికి తీసుకువెళ్లి, న్యాయం చేసేందుకు తను వంతు కృషి చేస్తానని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. ఏలూరు శాంతినగర్ లోని ఎంపీ మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయం ప్రతినిధులను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కొల్లేరు పరిరక్షణ సమితి నాయకులు యేసు రాజు, సత్యనారాయణ, బీకేఎం నాని, కొల్లి బాబి, తదితరులు కలిసి కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలతో కూడిన సమగ్ర నివేదికను బుధవారం అందజేశారు. అనంతరం అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల నేపథ్యంలో కొల్లేరు ప్రాంతంలో నెలకొన్న పరిస్థితులను ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, కొల్లేరు పరిరక్షణ సమితి నాయకులు ఎంపీ మహేష్ కుమార్ కు ఫోన్ లో వివరించారు. గతంలో చంద్రబాబు నాయుడు గారు కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ చూపారని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పట్టనట్లు వ్యవహరించడం వల్ల కొల్లేరు సమస్య మొదటికొచ్చిందని పరిరక్షణ సమితి నాయకులు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ ఇటీవల కైకలూరులో జరిగిన సమావేశంలో తీర్మానించిన వివరాలు, కొల్లేరు ప్రాంత ప్రజల అభిప్రాయాలను త్వరలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారిని కలిసి వివరిస్తానని ఎంపీ మహేష్ కుమార్ కొల్లేరు పరిరక్షణ సమితి నాయకులకు భరోసా ఇచ్చారు. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించడానికి ఎమ్మెల్యేలతో కలిసి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారాన్ని గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వం విస్మరించడంతో ప్రస్తుతం ఆ ప్రాంతవాసులు ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకుందని ఎంపీ పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కోరడంతో పాటు, న్యాయ పరంగా కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీ స్పష్టం చేశారు. త్వరలోనే కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని, ఆ ప్రాంత ప్రజలు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఎంపీ మహేష్ కుమార్ భరోసా ఇచ్చారు.

# వీరారెడ్డి పల్లె లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



యాడికి జనవరి 28 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) మండలంలోని వీరారెడ్డి పల్లి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా తెలియజేశారు.అలాగే రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులకు కొన్ని సూచనలు,, ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలపై అవగాహన కార్యక్రమం కల్పించడం జరిగింది. మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నుండి పంటను కాపాడుకోవాలి అన్నారు. కత్తెర పురుగు నివారణ కొరకు తొలిదశలో పురుగు నివారణకు క్లోరిఫైరిఫాస్ 20 ఇ.సి.2.5 మి.లీ/ లీటరు నీటికి కలిపి పిచికారీ




చేయాలి.ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి., 80 గ్రా? మందు200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి. విత్తిన 40-45 రోజుల దశలో: స్పైనోసాడ్ 45% ఎస్.సి. 60 మి.లీ. మందు 200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.ఉధృతి తీవ్రంగా ఉన్నప్పుడు లామ్డా సైహాలోత్రిన్ 20% ఇసి 200 మి.లీ. మందు200 లీటర్ల నీటికి కలిపి పిచికారీ చేయాలి.మందులు పిచికారీ చేసేటప్పుడు మొక్కజొన్న మొవ్వు సుడులు బాగా తడిసేలా పిచికారీ చేయాలి.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా , గ్రామ వ్యవసాయ అధికారి లలిత,రిలయన్స్ అధికార ప్రతినిధి గిరిబాబు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# పచ్చారు మేకల పల్లి లో ఉచిత కంటి పరీక్షలు



యాడికి జనవరి 29 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( శుభోదయం న్యూస్ ) మండల పరిధి లోని పచ్చారు మేకల పల్లి గ్రామం లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజు జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా జిల్లా సివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు 38



మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. 4 గురిని కంటి ఆపరేషన్ అవసరం ఉన్నవారిని గుర్తించారు. ఆపరేషన్ చేయించుకున్న వారికి అవసరమైన మందులు ఉచితంగా అందచేశారు.కార్యక్రమం లో అంగన్ వాడి టీచర్ జి .ఇందిర. యం.రామలక్ష్మి,ఆశా కార్యకర్త గంగా భవాని తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సత్రశాలలో మౌని అమావాస్య పూజలు



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : హిందూ మత విశ్వాసాల ప్రకారం మౌని అమావాస్య పర్వదినాన ప్రవహించే నీటిలో స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగటమే కాకుండా, పూర్వీకులను స్మరించుకుంటూ పిండప్రదానం, పూజలు చేయడం ద్వారా మోక్షాన్ని పొంది వైకుంఠ ప్రాప్తి కలుగుతుందని చెబుతారు. పురాణాల ప్రకారం మౌన ఉపవాస దీక్ష ఆచరించిన వారికి ఆధ్యాత్మిక పురోగతి లభించి, మోక్ష ప్రాప్తి కలుగుతుందని పండితులు అంటున్నారు. మౌని అమావాస్య సందర్భంగా పురాతన శైవ క్షేత్రం సత్రశాలలోని గంగా భ్రమరాంబిక సమేత మల్లికార్జున ఆలయంలో అర్చకులు చిట్యాల మల్లికార్జున శర్మ ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. పలువురు సమీప కృష్ణా ప్రవాహ నీటిలో స్నానమాచరించి తమ పూర్వీకులకు పితృ తర్పణాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ఎడ్ల పోటీలు



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : కానుకమాత 175 వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక సెయింట్ జోసెఫ్స్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న జాతీయ ఒంగోలు జాతి ఎద్దుల బండలాగుడు పోటీల్లో రెండో రోజు బుధవారం నాలుగు పళ్ళ విభాగంలో జరిగిన ఎడ్ల పోటీలను ఎంపీడీవో సరోజినీ దేవి ప్రారంభించారు. హోరాహోరీగా సాగిన పోటీలలో



గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం కండ్రిక గ్రామానికి చెందిన శీలం పద్మ నాయుడు ఎడ్ల జత, బాపట్ల మండలం జె పంగులూరుకు చెందిన చిలుకూరి నాగేశ్వరరావు ఎడ్ల జత 3900 అడుగులు లాగి ప్రథమ స్థానంలో విజేతలుగా నిలిచి రూ.40 వేల నగదు బహుమతి కైవసం చేసుకుంది. రెండో స్థానంలో పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం ముతుకుమల్లి ఎడ్ల జత(ముంద్రు జీవప్రసాద్), బాపట్ల మండలం సంతమగులూరు చెందిన ఎడ్ల జత (వజ్రాల తేజశ్రీ రెడ్డి) 3711 అడుగులు లాగి రూ.30 వేల నగదు, తృతీయ స్థానంలో దాచేపల్లి మండలం కేసానిపల్లికి చెందిన ఎడ్ల జత (నెల్లూరి రామకోటయ్య) 3705.10 అడుగులు లాగి రూ.25 వేల నగదు బహుమతి పొంది నాలుగు పళ్ళ విభాగాల్లో విజేతలుగా నిలవగా విజేతలకు బహుమతులను నిర్వాహకులు అందజేశారు. మొత్తం 15 ఎడ్ల జతలు పాల్గొన్నగా ఆరు జతలకు రూ.3 వేలు చొప్పున ప్రోత్సాహక బహుమతులు అందించినున్నట్లు కానుకమాత కోడెగిత్తల ప్రదర్శన కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఉత్సాహంగా జరిగిన ఎడ్ల పోటీలను తిలకించేందుకు పరిసర గ్రామాల ప్రజలు విశేషంగా తరలివచ్చారు.

# అడవుల సంరక్షణ తో అభివృద్ధి సాధ్యం....




తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): అడవుల సంరక్షణ తో అభివృద్ధి సాధ్యం అవుతుందని, ఎంపీపీ ఎర్ర నాగప్ప ,ఎంపీడీవో విశ్వమోహన్, డిప్యూటీ తహసిల్దార్ నాగరాజు లు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన తుగ్గలి లో ని వెలుగు భవనంలో సాధారణ భూములు, అడవుల సంరక్షణ అనే కార్యక్రమం పై అపార్ట్ ఎన్జీవో , ఫౌండేషన్ ఫర్ ఎకలాజికల్ సెక్యూరిటీ సంస్థల ఆధ్వర్యంలో అధికారులకు ప్రజలకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఎర్ర నాగప్ప ,ఎంపీడీవో విషమోహన్, డిప్యూటీ తహసిల్దార్ నాగరాజ్ లు మాట్లాడుతూ అడవుల సంరక్షణ సాధారణ భూములు పై అవగాహన కల్పించేందుకు ఈ సంస్థలు ముందుకు రావడం చాలా మంచి కార్యక్రమం ని వారు అన్నారు. ఈ సంస్థలు చేపడుతున్న మంచి కార్యక్రమాలకు ప్రభుత్వం తరఫున తాము వారికి కావలసిన సహకారం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అపార్డు సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఆపియా మండలంలో సాధారణ భూముల పరిరక్షణపై మండ సాధారణ భూముల పరిరక్షణ, వాటి సంరక్షణ ,బలోపేతం ప్రధాన అంశాలును వివరించారు. సాధారణ భూములు పర్యావరణ మార్పులో కీలక పాత్ర పోషిస్తాయని, వాటిని కాపాడటం ద్వారా పశువుల సంరక్షణకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె అన్నారు. సాధారణ భూముల పరిరక్షణ ద్వారా జీవవైవిధ్యాన్ని పెంపొందించుకోవడం, నీటి నిల్వలు మెరుగుపరచుకోవడం, పశువుల కాపరులకు మద్దతుగా నిలవడం వంటి ప్రయోజనాలను వారు చర్చించారు.రైతులకు, పశువుల కాపరులకు, మరియు గ్రామాల అభివృద్ధికి దిశానిర్దేశం చేస్తుందని హాజరైన సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ హేమ సుందర్, స్వచ్ఛంద సేవ సంస్థ కో డైరెక్టర్ వన్నూరువలి, సురేష్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంపై దాడి రాజ్యాంగం పై దాడే రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేద్దాం...



పార్వతీపురం, మన్యం జిల్లా ప్రతినిధి, బొద్దాన.శ్రీనివాస్.(శుభోదయం న్యూస్): పార్వతిపురం మన్యం జిల్లా కేంద్రంలో గల గవర్నమెంట్ జూనియర్ కాలేజీలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అనే నినాదంతో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కె. డేవిడ్ సభకు అధ్యక్షత వహించారు. ఉత్తరాంధ్ర కవి గౌరవనీయులైన గంటాడు గౌరి నాయుడు మాట్లాడుతూ. విద్యార్థి అన్న వాడు చదవాలి. అయితే బడిలో చెప్పేది మాత్రమే చదవటం కాదు సమాజం గురించి చదవాలి.సమాజం పట్ల అవగాహన ఉండాలి. సమాజం గురించి తెలుసుకోవలసిన అవసరం నేటి విద్యార్థులకు ఉంది. ఏమీ చదువుకోని వారు కూడా చాలా గొప్ప స్థానాల్లో ఉన్నారు. ఏం చదువుకున్నావ్ అని కాదు!ఎంత జ్ఞానం సంపాదించావు అనేది చాలా విలువైనది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు అణగారిన వర్గాల నుండి వచ్చారు. ఆ రోజుల్లో చదువుకోవడానికి మనకున్న సౌకర్యాలు లేవు. కానీ దేశం మొత్తం గౌరవించే అంతస్థాయికి ఎంతో కష్టపడి వెళ్లారు. అయితే ఆయన భారత రాజ్యాంగాన్ని



రచించడానికి ఏర్పాటుచేసిన డ్రాఫింగ్ కమిటీ చైర్మన్గా వ్యవహరించారు.ఆస్తి, ప్రాథమిక హక్కులు లేకుండా చేసి, పశువులు కంటే హీనంగా, కట్టు బానిసలుగా దోపిడీ చేసి, దారుణంగా అణచివేయబడ్డ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా సామాజిక తరగతులకు స్వాతంత్ర అనంతరం భారత రాజ్యాంగం అందరికీ విద్యా హక్కు కల్పించింది. ప్రభుత్వ రంగంలో ఉద్యోగ రిజర్వేషన్ కల్పించింది. చట్టం ముందు అందరూ సమానమేనని ప్రాథమిక హక్కులు కల్పించింది. మరల మన రాజ్యాంగ హక్కులపై దాడి జరుగుతోంది. అందుకే రిపబ్లిక్ డే సందర్భంగా మనువాదుల నుండి రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని అన్నారు.ఎస్ఎఫ్ఐ పార్వతిపురం మన్యం జిల్లా కార్యదర్శి కే రాజు మాట్లాడుతూ.రాష్ట్రం హక్కు కేంద్రం లాగేసింది ప్రాథమిక విద్యను కూడా కేంద్రం తన చేతుల్లోకి తీసుకుంది. ప్రాథమిక విద్యను ముక్కలు చేసేసింది. వచ్చే విద్యా సంవత్సరం నుండి వేల ప్రాథమిక పాఠశాలలు, మాధ్యమిక పాఠశాలలు మూసేయడానికి చంద్రబాబు ప్రభుత్వం సిద్ధమయ్యింది. బిజెపి కేంద్ర ప్రభుత్వ నేషనల్ విద్యా విధానంలో భాగమే ఈ కుట్ర కూడా. రాష్ట్రాలతో నిమిత్తం లేకుండా కేంద్రం ఏకపక్షంగా చేసిన నిర్ణయాలను రాష్ట్రం అమలు చేయడమే ఈ మార్పుల సారాంశం. ఇది పచ్చి రాజ్యాంగ వ్యతిరేక చర్య. రాష్ట్రం హక్కును కేంద్రం లాగేసినా ప్రతిఘటించకపోగా అమలు చేయడం చంద్రబాబు బీజేపీతో కలిసి రాష్ట్రానికి ద్రోహం చేయడమే. పవన్ కూడా భాగమే.పేదలకు ఉచిత నాణ్యమైన విద్య హులక్కే ప్రభుత్వ స్కూల్స్ మూసేసి, ప్రాథమిక, ఉన్నత విద్య ప్రైవేటుపరం చేయడంతో ప్రభుత్వం అందరికీ ఉచిత విద్య చెప్పాలనే రాజ్యాంగ ఆదేశాన్ని నిరాకరించడమే. డబ్బున్న వారు ప్రైవేటు చదువులు చదువుకుంటారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్థికంగా వెనకబడిన వారికి అందుబాటులో స్కూల్స్, కాలేజీలు ఉండవు. ఉన్న వాటిలో టీచర్లు, లెక్చరర్లు, ప్రొఫెసర్లు ఉండరు. మౌలిక సదుపాయాలు కూడా ఉండవు.మనువాదులు వేల సంవత్సరాలు దళితులు, గిరిజనులు, బీసీలు, మహిళలకు చదువు లేకుండా చేసారు. మరల కేంద్రంలో బీజేపీ రూపంలో గద్దెనెక్కిన మనువాదులు మరల గతంలోకి తీసుకెళ్తున్నారు. వాళ్ళతో టిడిపి, జనసేనా జతకలిశాయి. మనమే ప్రభుత్వ విద్యారంగాన్ని, రాష్ట్రం హక్కులు, లౌకిక ప్రజాతంత్ర రాజ్యాంగాన్ని రక్షించుకోవాలి. అందులో భాగంగా రిపబ్లిక్ డే సందర్భంగా జిల్లా అంతటా ప్రదర్శనలు జరిపి భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతిజ్ఞ చేద్దాం. విద్యార్థిని విద్యార్థులంతా కార్యక్రమం లో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టి. అఖిల్ ఎస్ఎఫ్ఐ మండల నాయకులు సాయి ,శారద, రాజేష్, కవిత, సుకన్ పాఠశాల యాజమాన్యం తాతబాబు, రవి కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

# వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఆర్థిక విధ్వంసంపై ప్రెస్ నోట్ విడుదల చేసిన ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు(బేబీ నాయన)...



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన. శ్రీనివాస్. (శుభోదయం న్యూస్):రూ.10 లక్షల కోట్లు అప్పు.ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారం.లక్షా 40 వేల కోట్లు చెల్లింపు భారం.ఆర్థిక వ్యవస్థ దివాళా.గడిచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజురీయంబర్స్ మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించింది. అప్పులు కూడా పుట్టని స్థితి ఏర్పడింది. ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాలి.. ఇప్పుడు ఇవి కూటమి ప్రభుత్వానికి గుదిబండలా మారింది.వైసీపీ ప్రభుత్వం పెట్టిన బకాయిలు కొన్నిటి వివరాలు:డిగ్రీ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు, ఫీజు రీయింబర్స్ మెంట్, చిక్కీలు, కోడిగుడ్లు, వసతి దీవెన కలిపి రూ.4527 కోట్లు ఆరోగ్యశ్రీ బకాయిలు రూ.1800కోట్లు.ధాన్యం బకాయిలు రూ.1600 కోట్లు.ఉద్యోగులకు బకాయిలు రూ.20,000 కోట్లు. ఇరిగేషన్ కాంట్రాక్టర్లు బకాయిలు రూ.19,000 కోట్లు.గృహ నిర్మాణం బకాయిలు రూ.7,800 కోట్లు.-ఉపాధి హామీ బకాయిలురూ.2,100 కోట్లు.ఇలా మొత్తం వైసీపీ ప్రభుత్వం పెట్టిన బాలాయి రూ.1.40 లక్షల కోట్లు ఉన్నవి. ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టిన దాఖలాలు లేవు.. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారు.జగన్ విలాసాలు, జల్సాలకు ప్రభుత్వ ధనం దుబారా రూ.19,871.35 కోట్లు.వైయస్ జగన్ కుటుంబ లూటీ రూ.8 లక్షల కోట్లు:ఐదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి గారూ రూ8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారు.. భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్ కు అనుమతులు..ఇలా ప్రతిదాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు దోచుకున్నారు..ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టారు..టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ కొనుగోళ్లు, రేషన్ బియ్యంలో చేతివాటం చూపారు. చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్దయెత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డారు.పై కారణాలన్నిటివల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసింది. ఇది నేటి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండగా తయారైంది, ప్రజలకు శాపంగా మారింది.!!

## జూడో టోర్నమెంట్లో
## శ్రీ చైతన్య హై స్కూల్ విద్యార్థి "ప్రజ్వత్" ప్రభంజనం!




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- టంగుటూరు శ్రీ చైతన్య హై స్కూల్ 10వ తరగతి విద్యార్థి మద్దిరాల నాగ ప్రజ్వత్ రాష్ట్రస్థాయి జూడో టోర్నమెంట్ 50 కేజీల లోపు విభాగంలో కన్సోలేషన్ బహుమతి మరియు రాష్ట్రస్థాయి అర్హత సర్టిఫికెట్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా బుధవారం హైస్కూల్ యాజమాన్యం మరియు ఉపాధ్యాయ సిబ్బంది ప్రజ్వత్ కు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య హై స్కూల్ కరస్పాండెంట్ వివి రమణ, హెడ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీమతి వెంకాయమ్మ, డైరెక్టర్ వివి రాజసింహ ఉపాధ్యాయ సిబ్బంది ప్రజ్వత్ కు అభినందనలు తెలిపిన వారిలో ఉన్నారు.

## హైదరాబాదులో ఫిబ్రవరి 7న జరిగే
## లక్ష డప్పులు వెయ్యి గొంతులు సభను జయప్రదం చేయాలి
### ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు నేలపాటి రాజు మాదగ



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్) : ఫిబ్రవరి 7వ తేదీన హైదరాబాదులో జరిగే ఎమ్మార్పీఎస్ సభను జయప్రదం చేసేందుకు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం కనిగిరి లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని ఇంచార్జ్ రావినూతల కోటయ్య మాదిగ తెలియజేశారు, ఈసమావేశం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో జరిగింది. ఈ మావేశం నియోజకవర్గం ఇంచార్జి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశలో ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజు మాదిగ



మాట్లాడుతూ ఫిబ్రవరి 7న హైదరాబాదులో లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమం విజయవంతం కోసం ప్రతి మాదిగ బిడ్డ కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రామయ్య మాదిగ, గూడూరి శేఖర్ మాదిగ, కుమ్మరి కుంటరాజు మాదిగ, మల్లె పోగు యోహాను మాదిగ, చిట్టిబాబు మాదిగ, పామూరు మండల అధ్యక్షులు ప్రకాశం మాదిగ, పిసి పల్లి మండల అధ్యక్షులు గంగవరపు రోజెస్ మాదిగ, మనోహర్ మాదిగ, జార్జ్ మాదిగ, హెచ్ఎం పాడు ఎం.ఎస్.పి అధ్యక్షులు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండ్ల తోటల వైపు మెగ్గు చూపాలి
## జిల్లాఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్



ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఇంచార్జి కాకర్ల కోటయ్య (శుభోదయం న్యూస్): రైతులు పండ్ల తోటలపై మొగ్గు చూపాలని ఉద్యానవన శాఖ అధికారి గోపీచంద్ తెలిపారు బుధవారం జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై. గోపీచంద్ కవలకుంట్ల గ్రామంలో పర్యటించారు. పండ్ల తోటలు ఉన్న రైతులకు నీటి కుంటలు మంజూరు చేస్తాము అని తెలిపారు. రైతులు అధిక ఆదాయాన్ని ఇచ్చే పండ్ల తోటల వైపు మొగ్గు చూపాలని కోరారు. ఏప్రిల్ తర్వాత పాత బత్తాయి మరియు నిమ్మ తోటలను బాగు చేసుకోడానికి పునరుద్ధరణ పథకం అందిస్తామని తెలిపారు. మిరప తోటలు వర్షాల వలన తాలు కాయ ఎక్కువగా రావడం, నల్ల తామర పురుగు



వలన బాగా నష్టం జరిగిందని, మార్కెట్ రేటు కూడా ఆశాజనకంగా లేకపోవడంతో రైతులు నిరాశ లో ఉన్నారని, ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తున్నారు . పంట ఈ క్రాఫ్ లో నమోదు చేసుకున్న వారికి పంట భీమా వర్తిస్తుందని తెలిపారు. మిరప రైతులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, విచక్షణా రహితంగా పురుగు మందులు వాడకుండా ఖర్చు తగ్గించుకోవాలని, కాయలు ఆరబోసేటపుడు తాలుకాయలను వేరు చేసి ఆరబోసుకోవాలని సూచించారు. రబీ లో ఈ పంట నమోదు చేసిన పొలాలను పరిశీలించారు. ఉద్యాన శాఖ ద్వారా అందుబాటులో ఉన్న పథకాలను గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకుల ద్వారా తెలుసుకోని ఉపయోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఆయన అంత వైపాలెం ఉద్యానవన శాఖ అధికారి ఆదిరెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# జాతీయ ఉపాధి హామీ పథకం




దోర్నాల మండల రిపోర్టర్- ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా'దోర్నాల మండలం'జాతీయ ఉపాధి హామీ పథకం (ఎన్ ఆర్ ఈ జి ఎస్) కార్యాలయంలో ఏ పి డి నిర్మలాదేవి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉపాధి హామీ పనుల్లో ఎటువంటి అవకతవకలు జరగకుండా కూలీలకు తప్పకుండా పని దినాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈసీ చాణిక్య, దోర్నాల మండలం ఫీల్డ్ అసిస్టెంట్లు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

## : టంగుటూరు జరిగిన పశువైద్య శిబిరం!
## ప్రముఖ పశు వైద్య నిపుణులు డాక్టర్ సుధీర్ బాబుకు సన్మానం




టంగుటూరు మండల రిపోర్టర్ :- వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :- టంగుటూరులో బుధవారం స్థానిక వి హెచ్ సి సెంటర్లో పశు వైద్య శిబిరం జరిగింది. సహాయ సంచాలకులు ప్రముఖ పశు వైద్య నిపుణులు డాక్టర్ కసుకుర్తి సుధీర్ బాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మాజీ ఎంపీపీ చదరవాడ చంద్రశేఖర్, టిడిపి సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, మక్కెన కోటేశ్వరరావు తదితరులు పాల్గొని ప్రసంగించడం జరిగింది. ఈ సందర్భంగా పశు పోషకులకు మందులు పంపిణీ చేయడం జరిగింది. తదనంతరం ఇటీవల రాష్ట్ర జిల్లా స్థాయి అవార్డులు పొందిన డాక్టర్ సుధీర్ బాబును పలువురు ప్రముఖులు ఘనంగా సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వృత్తిరీత్యా డాక్టర్ సుధీర్ బాబు చేసిన సేవలను ప్రముఖులు కొనిడాయారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి విచ్చేసిన పశు వైద్య నిపుణులు శ్రీమతి వై ధనలక్ష్మి, జి విజయ మాధవి, ఎం సోమశేఖర్, వి ఎల్ ఓ రమేష్ వారి సిబ్బంది, గ్రామ రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ఇందిరా నగర్ లో పందుల బెడదలు



ఎర్రగొండపాలెం, మండల్ రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ఎర్రగొండపాలెం పట్టణములోని ఇందిరానగర్ లో రవీంద్ర వైద్యశాల వెనుక రెండు బజార్లో ఉన్నాయి ఈ రెండు రోడ్లలో పందులు గుంపులు గుంపులుగా తిరుగుతున్నాయి స్కూలు పిల్లలకు వృద్ధులకు మరియు మోటార్ సైకిల్ లకు అడ్డంగా వచ్చుచున్నాయి కొంతమంది మోటార్ సైకిల్ లకు తగిలి కింద పడటం జరుగుతున్నది ఆసుపత్రికి పోవటం జరుగుతున్నది పిల్లలు స్కూలుకు పోవడం ఇబ్బందిగా ఉన్నది కొంతమంది పల్లెటూరు నుంచి పందులను ఎర్రగొండపాలెం లోనే వదులుతున్నారు ఆ పందులను రెండు రోజులకు ఒకసారి వచ్చి వాటి ఆలనా పాలనా చూసుకుంటూ పోతున్నారు ఇది ఒక వ్యాపారం అయిపోయినది కావున ఎర్రగొండపాలెం పంచాయతీ వారు తగు చర్య తీసుకుని ఎర్రగొండపాలెం ప్రజలు కోరుకుంటున్నారు.

## "సింగరాయకొండలో ఈ నెల 31 న జాబ్ మేళా"




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం, సీడాప్, సంయుక్తంగా సింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఈ నెల 31 వ తేదీన ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 3:00 గంటల జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి జే. రవితేజ వెల్లడించారు. గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, ఐసీఐసీఐ లాంబార్డ్ జనరల్ ఇన్సూరెన్స్, శ్రీరామ్ చిట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ కంపెనీలు ఈ మేళాలో పాల్గొంటున్నాయి. 10వ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్ మరియు ఏదైనా డిగ్రీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చు. ఇంటర్వ్యూలో ఎంపికైన అభ్యర్థులకు రూ.12,000/- నుండి రూ.20,000/- వరకు జీతంతో పాటు, పనితీరు ఆధారంగా అదనపు ప్రోత్సాహకాలు అందించనున్నట్లు తెలిపారు. నిరుద్యోగ యువతకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించడంతో పాటు, ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ ఆధార్ కార్డు మరియు విద్యా ప్రమాణపత్రాల జిరాక్స్ కాపీలతో హాజరుకావాలని తెలియజేశారు. మరిన్ని 8897964505 నంబరును సంప్రదించవచ్చు.

## యువత మేలుకో... భవిత నీదే తెలుసుకో...
## జీవితంలో యుక్త వయస్సు నిర్ణయాలే కీలకం
### తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్
### రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం



రాజేంద్రనగర్, (శుభోదయం న్యూస్): జీవితంలో అత్యంత కీలకమైన దశ యవ్వన దశ అని ఈ దశలో తీసుకున్న నిర్ణయాల ఆధారంగానే జీవిత భవితవ్యం ఉంటుందని తెలంగాణ సైకలాజికల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రముఖ సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ లోని సి.టీ.ఐ కాన్ఫరెన్స్ హాల్ లో యువజన మరియు క్రీడా మంత్రిత్వశాఖ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో ట్రైబల్ యూత్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సైకాలజిస్ట్ డాక్టర్ ఎం.ఏ.కరీం ప్రధాన శిక్షకులుగా పాల్గొని యువతకు మానసిక శక్తి సామర్థ్యాలపై శిక్షణ ఇచ్చారు. యుక్త వయసు నిర్ణయాలే భవిష్యత్తుకు పునాదులుగా నిలుస్తాయని, దిశ నిర్దేశంలో స్థిరత్వం కోల్పోకుండా ఉండాలంటే వ్యక్తిగత శ్రద్ధ పట్టుదల అవసరం ఉందని అన్నారు. లక్ష్యం లేని జీవితం వృధా అవుతుందని సూచించారు. యువత ఆధునిక వ్యసనాలకు బానిసగా మారి మానవీయ సహజ సంబంధాలకు దురమవుతున్నారని,




మద్యం మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని చెప్పారు. అంతర్జాల వినియోగంలో విచ్చల విడిగా స్నేహం ముసుగులో వ్యక్తిగత వ్యత్యాసాలకులోనై దారి తప్పుతున్నారని ఆందోళన వ్యక్తపరిచారు. స్మార్ట్ ఫోన్ లో అధిక సమయం గడిపే యువత మానసిక రుగ్మతలకు గురవుతున్నారని అన్నారు. శిక్షణలో భాగంగా మైండ్ పవర్ అంశంపై సెల్ఫ్ ఇమేజ్, స్వయభావనలను ఉన్నతంగా ఎదిగేలా మానసిక ఆరోగ్య ఉపయోగాలు, ప్రవర్తన తీరుల పై ప్రయోగాత్మక డేమో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా యువజన అధికారిని ఖుష్బూ గుప్తా, నల్గొండ జిల్లా యువజన అధికారి ప్రవీణ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ పి.వెంకటరమణ, యువజన సర్వీసుల శాఖ అధికారులు సిబ్బందితోపాటు మహారాష్ట్ర, ఝార?ండ్ మరియు ఛత్తీస్ గడ్ రాష్ట్రాల నుండి సుమారు రెండు వందలకుపై యువతీ యువకులు పాల్గొన్నారు.

## అతి త్వరలో ప్రారంభం కాబోతున్న వనదేవతల జాతర..



(శుభోదయం న్యూస్) మంగపేట మండలం : కోటిపల్లి జబ్బుని గూడెం శివారులో గల నెమల్ల గుట్టలో కొలువై ఉన్న శ్రీ సమ్మక్క సారలమ్మ మహా తల్లుల జాతర ఫిబ్రవరి 11 నుండి ఫిబ్రవరి 14 వరకు అంగరంగ వైభవంగా జరుగుతుందని .. పూజారి నరేష్ తెలిపారు .. గత కొద్ది సంవత్సరాల క్రితం పూజ నరేష్ కలలో కనిపించినా మహాదేవతలు తాము నెమలిగుట్టలో కొలువై ఉన్నామని వెలికితీసి పూజలు అందించమని కలలో ఆ మహా తల్లులు కనిపించి చెప్పగా నరేష్ మరియు ఆ గ్రామ ప్రజలు మన దేవతలను వెలికి తీసి గద్దెలు కట్టించి పూజించడం జరిగింతుంది..పేద కుటుంబానికి చెందిన నరేష్ ఆర్థిక సోమత లేకున్నా కూలి పనులు చేసుకుంటూ వ్యవసాయ పనులు చేసుకుంటూ వచ్చిన దాంతో తల్లులకు జాతరలు జరిపించి ఆ తల్లుల మహత్యాన్ని , మహిమలను నలుమూలల చాటుతున్నాడు.. సమ్మక్క సారలమ్మ కష్టజీవులను కనుకరించే తల్లులు అని జనం తండోపతండాలుగా గతంలో కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న ఈ జాతరను సందర్శించి ఆ తల్లుల మహత్యాన్ని మహిమల గురించి కలుసుకొని తరించిపోతున్నారు జనాలు ఆ తల్లుల మహిమాన్వితం రోజురోజుకు పెరిగిపోతూ ఆ నోట ఈ నోట వేగంగా వ్యాప్తి చెంది హైదరాబాదు, సూర్యాపేట,విజయవాడ, గుంటూరు ,లాంటి సుధీర సుధీర ప్రాంతాల నుండి కూడా జనాలు తల్లుల్ని దర్శించుకోవడానికి గత





కొద్ది సంవత్సరాలుగా వస్తున్నారని తెలంగాణ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు కూడా సమ్మక్క సారలమ్మ మహిమల గురించి తెలుసుకొని జాతరలో అధిక సంఖ్యలో పాల్గొని తల్లుల్ని దర్శించుకుని తరించిపోతున్నారని పూజారి నరేష్ సంతోషం వ్యక్తం చేశారు.. ఈ సంవత్సరం ఈ ఫిబ్రవరి 11 నుండి 14 వరకు సమ్మక్క సారలమ్మ జాతర నెమలిగుట్టలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది అని భక్త మహాశయులకు తెలియజేశారు కావున సమ్మక్క సారలమ్మ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తల్లుల మహత్యాన్ని మహిమలను ,తరించుకొని,ఆశీర్వాదాలు పొందాలని కోరారు..

## ప్రభుత్వ భూమిని కాపాడలేని జిన్నారం స్థానిక తహసిల్దార్



జిన్నారం : (శుభోదయం న్యూస్)సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రంలో ఒకటో సర్వే నెంబర్ ప్రభుత్వ భూమి ఈ భూమిలోకి జిన్నారం గ్రామానికి చెందిన అంతి రెడ్డి గారి రమాదేవి వీరి భూమి సర్వే నంబర్ 58 లో ఉంది కానీ 58వ సర్వేనెంబర్ రోడ్డుకు దాటుకొని ఇప్పుడు నిర్మిస్తున్నటువంటి శివాలయం గుట్ట పైకి వచ్చింది ఇది అక్రమమని జిన్నారం మండలం సర్వేర్ కి తహసిల్దార్ దృష్టికి సంగారెడ్డి ఆర్డిఓ గారి దృష్టికి సంగారెడ్డి కలెక్టర్ గారి దృష్టికి తీసుకెళ్లినాము అయినా చలించని రెవెన్యూ యంత్రాంగం. ఈ తగాదాను ఎప్పుడూ సర్వే చేయించి ముగిస్తారో అర్థం కాని పరిస్థితి ఒకవైపు 58 సర్వే నెంబర్లు పట్టేదారులు ఒకవైపు జిన్నారం గ్రామ ప్రజలు ఎంత గొడవ పడినా పట్టించుకోని తహసిల్దార్ తెలిసి తెలవనట్టు ఊరుకొంటున్నాడు మరి ఎందుకు సర్వే చేయించడం లేదు అర్థం కాని పరిస్థితి తాసిల్దార్ గారు సమస్యలు తీర్చడానికి వచ్చినారా లేకపోతే సృష్టించడానికి వచ్చినారా ప్రజలకు అర్థం కాని పరిస్థితి మూడు నెలలైనా అలాగే మూలన పడేసిన వైనం ఈ విషయం జిన్నారం గ్రామ ప్రజలకు సంకటంగా మారింది దయచేసి పై అధికారులైన పట్టించుకోగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి

### సిద్దిపేట జిల్లా శుభోదయం న్యూస్



అక్బర్ పేట భూంపల్లి మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన చాట్లపల్లి శ్రీనివాస్ గౌడ్ గారికి 60 వేల రూపాయల చెక్కును, వీరారెడ్డి పల్లి గ్రామానికి చెందిన రెడ్డిపల్లి నరసింహారెడ్డి గారికి 60 వేల రూపాయల చెక్కును అందించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరమని తెలిపారు. పేద ప్రజల ఆరోగ్యం కోసం ప్రజా ప్రభుత్వం, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

## రుద్రారం గ్రామదేవతల బండ్ల ఊరేగింపు జాతరలో పాల్గొన్న.... దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



(శుభోదయం న్యూస్ ):అక్బర్ పేట భూంపల్లి మండలంలోని రుద్రారం గ్రామంలో మాఘ అమావాస్య సందర్భంగా గ్రామ దేవతలకు బండ్ల ఊరేగింపు, జాతరలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు అందించాలి



బీర్కూర్, మండలం రిపోర్టర్(శుభోదయం న్యూస్):-తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన వారి అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఈ రోజు తహశీల్దార్ కార్యాలయం తహసీల్దార్ లత కుమారి గారికి వినతిపత్రం అందజేయాడం జరిగింది తెలంగాణ రాష్ట్రం వ్యాప్తంగా అభయహస్తం పథకం కింద 34 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు దాంట్లో 24 లక్షల మంది సభ్యులను చేర్చాలని 10 లక్షల మంది కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు కాని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో పైలెట్ గ్రామ%శీ% కింద కేవలం ఒకే గ్రామాన్ని ఎంపిక చేయడం దురదృష్టకరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు మంజూరు చేస్తా%శీ% అని చేయక పోవడం సిగ్గు చేటు ఈ విషయం లో జోక్యం చేసుకుని ముఖ్య మంత్రి తెలంగాణ రాష్ట్రం అన్ని మండలాల్లో అన్ని గ్రామాల అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయాలి లేని పక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అన్ని మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించి ప్రజలకు న్యాయం చేసే విధంగా ముందు వెళ్తా%శీ% అని బిజెపి మండల అధ్యక్షులు నాగేళ్ల సాయి కిరణ్ అన్నారు ఈ కార్యక్రమంలో కిరణ్, మండల ప్రధాన కార్యదర్శి యోగేష్, బిజెపి సీనియర్ నాయకులు సాయి బాబా, వడ్ల బస్వరాజు, గజేందర్, కార్యకర్తలు శంకర్, ఉప్పు శ్రీనివాస్, తామల్ల. శ్రీనివాస్ పాల్గొన్నారు

## ఏం.ఈ.ఓ కి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు



బీర్కూర్, మండలం (శుభోదయం న్యూస్):మండలం పెద్దగుల్ల గ్రామంలో ఉన్న వేదవాహిని,మాణిక్ ప్రభు ప్రైవెట్ స్కూల్ యాజమాన్యలు ఎవరికీ వారే ఇష్టాను సారంగా వ్యవహరిస్తు అధికా పిజులు వాసులు చేస్తున్నారని (ఏ.ఐ.ఎస్.బీ) ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ జిల్లా అధ్యక్షులు బైరాపూర్ రవీందర్ గౌడ్ (బీసీ.వీఎస్) ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దత్తు అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేదవాహిని స్కూల్,మాణిక్ ప్రభు ప్రైవెట్ స్కూళల్లో అర్హులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన చేపడుటలేరని,కేవలం ఇంటర్,డిగ్రీ పాస్ పేయిల్ అయినా వారితోనే విద్యాబోధన కొనసాగిస్తునరాని వారు పేర్కొన్నారు.మరియు ఈ పాఠశాలలో పిల్లలు ఆడుకోవడానికి అరకొరగా ఆట స్థలాలు ఉన్నాయని,ఫైర్ సేఫ్టిలు ఏమాత్రం లేవని వారు అన్నారు.మరియు ఎగ్జామ్స్ పీజులు,గేమ్స్ పీజులు,స్పెషల్ తరగతులు దీనికి తోడు బస్సుల పీజులు అంటూ విద్యార్థుల తల్లీ,తండ్రుల దెగ్గర అధికా పీజులు వాసులు చేస్తున్నారని వారు అన్నారు.కావున వెంటనే ఈ రెండు ప్రైవెట్ పాఠశాలల యాజమాన్యలపై వెంటనే మండల విద్యాధికారి,జిల్లా విద్యాశాఖ అధికారూలు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని వారు అధికారులనూ కోరారు.లేని మా (ఏ.ఐ.ఎస్.బి) (బీసీ. వీసీ) విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఆఫీస్ నూ జిల్లా (డిఈఓ)ఆఫీస్ లను ముట్టడించగలమని వారు తెలిపారు.

## టి పి సి సి అధ్యక్షుని కలిసిన మేకపోతుల



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్):టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదర్ గూడ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ జాతీయ నాయకులు పార్లమెంట్ పక్ష నేత రాహుల్ గాంధీ గారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు సామాజిక న్యాయ సాధన ఆలోచన మేరకు స్థానిక సంస్థల్లో, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్,మునిసిపాలిటీలలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిచాలి.కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి.ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ మరియు టీచర్లు ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు టికెట్స్ కేటాయించాలి.మహాత్మా జ్యోతిరావు పూలే ఓవర్సిస్(బీసీ విదేశీ విద్యానిది స్కిం) గత



ప్రభుత్వం నుంచి పెండింగ్ లో ఉన్న నిధులు వెంటనే విడుదల చెయ్యాలి.బీసీ విద్యార్థుల ఫీజు రిఅంబేర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ బకాయిలు వెంటనే రేలీజ్ చెయ్యాలి.రాష్ట్రంలోనీ కాంట్రాక్టుల్లో 42% బీసీ లాకు కేటాంచాలి.మరియు అనేక సమస్యలు పై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో " పేదల రిజర్వేషన్ పోరాట సమితి" రాష్ట్ర అధ్యక్షులు( పి ఆర్ పి ఎస్ ) గిరగాని భిక్షపతి గౌడ్, టి బి సి ఎస్ ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ ర్ర శ్రీహరి గౌడ్, టి బి సి ఎస్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి తౌటం సత్యం నేత, మహేష్ ముదిరాజ్ ,రాకేష్ యాదవ్ , అభిషేక్ పటేల్, సలీమ్ పైల్మాన్, లక్మి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు...

## రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం రాష్ట్ర దళిత బంధు సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ చిట్టి మల్ల సమ్మయ్య



(శుభోదయం న్యూస్ ): రెండో విడత దళిత బంధు పథకం ద్వారా ఎంపికై గ్రౌండింగ్ అయి అలాగే ఎకౌంట్లో ఉన్నటువంటి డబ్బులను మరియు వివిధ జిల్లా కలెక్టర్ల ఎకౌంట్లో లలో ఉన్న డబ్బులను వెంటనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే విధంగా అధికారులకు ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని దళిత బంధు సాధన సమితి పక్షాన స్వాగతిస్తున్నట్లు రాష్ట్రకన్వీనర్ చిట్టిమల్ల సమ్మయ్య తెలిపారు.గత 13 నెలలుగా ప్రభుత్వానికి తమ ఆకాంక్ష తెలిపే విధంగా శాంతియుత మార్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టడం ద్వారానే రాష్ట్ర ప్రభుత్వం దానిని గుర్తించి ప్రక్రియను ప్రారంభించిందని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క గారికి మరియు రాష్ట్ర మంత్రి వర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి దళిత బంధు లబ్ధిదారులు కూడా అండగా ఉంటారని కాపాడుకున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతామని తెలిపారు.దయచేసి రెండో విడత ద్వారా ఎంపికైన రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి లబ్ధిదారుడికి జిల్లాల కలెక్టర్ల అకౌంట్ లో ఉన్న డబ్బులను తక్షణమే షరతులు లేకుండా వారి అకౌంట్లో జమ చేయాలని చిట్టిమళ్ళ సమ్మయ్య గారు కోరారు....త్వరలోనే రాష్ట్ర బృందం ముఖ్యమంత్రి గారికి ఉప ముఖ్యమంత్రి గారికి మంత్రి మండలికి కలిసి కృతజ్ఞతలు తెలియజేస్తామని ఈ ఉద్యమానికి సహకరించిన ప్రతి ఒక్కరికి వివిధ రాజకీయ పార్టీలకు వివిధ ప్రజా సంఘాలకు మేధావులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చిట్టిమళ్ల సమ్మయ్యగారు తెలిపారు.

## మాఘ స్నానాలు..వనంలో సందడి



పాపన్నపేట,(శుభోదయం న్యూస్ ):ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.మాఘ అమావాస్య సందర్భంగా దుర్గమ్మకు విశేషఅలంకరణ చేశారు.అర్చకులు మాతకు ప్రత్యేక పూజలు చేశారు.దద్దోజనం(పెరుగు అన్నం) ప్రసాదాన్ని మాతకు నివేదించారు.భక్తులు బుధవారం వనదుర్గా క్షేత్రానికి భారీగా తరలి వచ్చారు.మంజీరా నది పాయల్లో పుణ్య స్నానాలు చేశారు.అనంతరం వనదుర్గమ్మను దర్శించుకున్నారు.ఒడి బియ్యం,బోనాలు,తలా నీలాలు సమర్పించారు.కానుకలు హుండీలో వేశారు.బండ రాళు ,,వృక్షాల కింద కూర్చొని భక్తులు రుచికరమైన ఆహారాన్ని తిన్నారు.సుదూర ప్రాంతాల నుండి తరలి వచ్చిన భక్తులతో





వనంలో సందడి నెలకొంది.హైదరాబాద్ నుండి పోతంశెట్టి పల్లి మీదుగా వంతెనల మీదుగా రాకపోకలు ఎక్కువగా సాగాయి.వనదుర్గా ప్రాజెక్ట్ నీటితో పర్యాటకులను కనువిందు చేసింది.ఆలయ ఈఓ చంద్ర శేఖర్ తగు ఏర్పాట్లు చేశారు.మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ నగేష్ ఉదయం అమ్మవారిని దర్శించుకున్నారు.ఎస్ పి ఉదయ్ కుమార్ బందోబస్తు పర్యవేక్షించారు.ఈసందర్భంగా పోలీస్ శాఖ,రెవెన్యూ శాఖ,వివిధ శాఖల అధికారుల సహాయంతో భక్తులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ ఈఓ తెలిపారు.

# మేయర్ అధ్యక్షతన బల్దియా సర్వసభ్య సమావేశం....

### 23 ఎజెండా అంశాలు రూ. 65.8 కోట్ల అభివృద్ధి పనులకు బల్దియా కౌన్సిల్ ఆమోదం....

### ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన వరంగల్ లోక్ సభ సభ్యురాలు డా. కడియం కావ్య




వరంగల్ జిల్లా. (శుభోదయం న్యూస్): బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ లో నగర మేయర్ గుండు సుధారాణి,అధ్యక్షతన. కౌన్సిల్ సమావేశం జరిగింది..ఇటీవల మరణించిన మాజీ ప్రధాని స్వర్గీయ డా. మన్మోహన్ సింగ్ కు కౌన్సిల్ సంతాపం తెలిపి 2 నిం.లు మౌనం..నగర మేయర్. గుండు సుధారాణి అధ్యక్షతన,నిర్వహించిన కౌన్సిల్ సమావేశం 23 ఎజెండా అంశాలు రూ. 65.8 కోట్ల అభివృద్ధి పనులకు ఆమోదం,అనంతరం వరంగల్ లోక్ సభ సభ్యురాలు డా.కడియం కావ్య బల్దియా ఎక్స్ అఫిషియో సభ్యురాలిగా కమిషనర్ ప్రమాణ స్వీకారం చేయించారు.బల్దియా పరిధి లోని పేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ రైతు భరోసా అమలుకు కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసింది.ఈ సందర్భం గా,రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ మాట్లాడుతూ,వరంగల్ మహా నగర



సమగ్రాభివృద్దే ధ్యేయం గా రాష్ట్ర ముఖ్యమంత్రి నిధుల వరాల జల్లు కురిపించారని అన్నారు. రూ. 6100 కోట్ల రూపాయలు మంజూరు చేయడం వరంగల్ నగర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినన్నారు. బల్దియా లో గతంలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను చెల్లించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ. 187 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు. కౌన్సిల్ సమావేశంలో ప్రతి కార్పొరేటర్ తమ సమస్యలు తెలిపే విధంగా అవకాశం కల్పించామని, వారి డివిజన్ కు చెందిన సమస్యలు పరిష్కరించుటకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. ఇటీవల ప్రతి డివిజన్ కు అభివృద్ధి కొరకు రూ. 30 లక్షల లు పార్టీలకతీతంగా అన్ని డివిజన్ లకు కేటాయించడం జరిగిందని, అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, అదేవిధంగా ప్రతి డివిజన్ కు నిధుల లభ్యతను బట్టి అభివృద్ధి నిమిత్తం నిధులు మంజూరు చేయాలని మేయర్ ను కోరడం జరిగిందన్నారు.నగర మేయర్, గుండు సుధారాణి మాట్లాడుతూ,హైదరాబాద్ నగరంతో సమానంగా వరంగల్ మహా నగర సమగ్రాభివృద్ధి కోసం గతంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం, ఏ మంత్రి చేయని విధంగా కనివిని ఎరుగని రీతిలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి,రేవంత్ రెడ్డి గత నవంబర్ 19 న వరంగల్ మహానగరం పై నిధుల వరద పారించారని వరంగల్ నగరాభివృద్ధికి సుమారు రూ .6100 కోట్లు మంజూరు చేయడం వరంగల్ నగర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించాలని అన్నారు.వరంగల్ నగరాన్ని ఆధునిక నగరంగా తీర్చిదిద్దుటకు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ఎస్.టి.పి అండర్ గ్రౌండ్ కేబుల్ సిస్టం ఏర్పాటు చేయుటకు రూ. 4100 కోట్ల నిధులు కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు.ఉత్తర తెలంగాణలో వ్యాపార వాణిజ్య కేంద్రంగా బాసిల్లుతున్న వరంగల్ మహానగరం నుండి విమాన రవాణా సేవల పునరుద్ధరణకు గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి.రేవంత్ రెడ్డి, భూసేకరణ కోసం రూ. 205 కోట్ల నిధులు కేటాయించడం హర్షణీయం. రానున్న రోజుల్లో వరంగల్ నగరానికి కార్పొరేట్ సంస్థలు, ఐటీ దిగ్గజాలు, పారిశ్రామికవేత్తలు వరంగల్ వైపు చూసే పరిస్థితి ఆసన్నమైందని తెలిపారు.వరంగల్ నగర సమగ్ర అభివృద్ధి కోసం అడగగానే నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి, రేవంత్ రెడ్డి , గౌరవ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ సందర్భంగా వరంగల్ నగర ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. 2019 సం. నుండి పెండింగ్ లో ఉన్న రిజిస్ట్రేషన్ స్టాంప్ డ్యూటీ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని. ఈ నిధులతో ఒప్పంద ఉద్యోగ కార్మికుల జీతభత్యాలు, విద్యుత్ బిల్లులు, ఈ.ఎస్.ఐ., ఈ.పి.సి. బకాయిలు చెల్లించేందుకు మార్గం సుగమమైందని అన్నారు.నగరంలోని 66 డివిజన్ లలో నిధులు లేక ఇబ్బందులు పడుతున్న తరుణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో డివిజన్లలో అత్యవసర అభివృద్ధి పనుల నిమిత్తం ప్రతి డివిజన్ కు రూ. 30 లక్షల చొప్పున నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు.న్యూఢిల్లీలో గత నవంబర్ 23వ తేదీన జరిగిన 16వ ఆర్థిక సంఘం సమావేశానికి హాజరై నగరానికి వరద నీటి కాలువలు భూగర్భ, సరస్సులు నీటి వనరుల పునరుద్ధరణ, నీటి సరఫరా వంటి సమగ్ర అభివృద్ధికి అదనంగా 5 వేల కోట్ల రూపాయలు, బయోమైనింగ్ ప్లాంట్లను స్థాపించుటకు 50 కోట్ల రూపాయలు, స్వచ్ఛభారత్ మిషన్ ఫండ్ కింద 100 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరడం జరిగిందని తెలిపారు.భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 18-25 వ తేదీ వరకు గౌరవ కార్పొరేటర్లకు, బల్దియా ఉద్యోగులకు, మీడియా ప్రతినిధులకు, కాంట్రాక్టర్లకు క్రికెట్ పోటీలతో పాటు ఇండోర్ గేమ్స్ బ్యాడ్మింటన్, మ్యూజికల్ చైర్, టగ్ ఆఫ్ వార్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్ తదితర క్రీడలలో గౌరవ మహిళా కార్పొరేటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయా క్రీడలలో గెలుపొందిన విజేతలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా డాక్టర్ అశ్విని తానాజీ వాకడేతో కలసి పురస్కారాలు ప్రధానం చేయడం జరిగిందని చెప్పారు.హనుమకొండ, వరంగల్ నగరాల్లో మండల, జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలను విజయవంతంగా నిర్వహించుటకు గాను బల్దియా ఆధ్వర్యంలో హనుమకొండ జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో, వరంగల్ ఓసిటి స్టేడియంలో మరమ్మతులు, క్రీడలకు సంబంధించిన ఏర్పాట్లు, పారిశుద్ధ్యం, లైటింగ్ తదితర పనులతో పాటు క్రీడాకారులకు స్నాక్స్ అందించడం జరిగిందని తెలిపారు.ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ,అజాం జాహిమిల్ భవన నిర్మాణ అంశంపై తీసుకున్న చర్యలపై అధికారులు వివరణ ఇవ్వాలని కోరగా, కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే వివరణ ఇస్తూ అక్రమ నిర్మాణం జరగకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, భవన నిర్మాణ అనుమతులను రద్దు చేస్తూ నోటీసులు జారీ చేయగా వారు కోర్టుకు ఆశ్రయించగా, ప్రస్తుతం ఈ సమస్య కోర్టు పరిధిలో ఉందన్నారు. ఈ అంశంపై రెవిన్యూ శాఖ వారి కూడా సహకారం కావాలని కమిషనర్ కోరారు. వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ,రాజకీయాలకతీతంగా అన్ని డివిజన్లకు డివిజన్ కు 30 లక్షలు కేటాయించడం వల్ల అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ప్రతి డివిజన్ కు మరో 30 లక్షలు చొప్పున, అదేవిధంగా ప్రతి మూడు నెలలకోసారి ప్రతి డివిజన్ కు అత్యవసర పనుల నిమిత్తం 5 లక్షల రూపాయలు కేటాయించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. సభ్యులు కౌన్సిల్ సమయం వృధా చేయకుండా తమ తమ డివిజన్ల అభివృద్ధి సమస్యలు పరిష్కరించుకోవాలన్నారు. వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మాట్లాడుతూ,నగర పాలక సంస్థ




పరిధిలో తన నియోజకవర్గానికి సంబంధించిన 31 గ్రామాలు విలీన మైనందున ఆయా గ్రామాల నిరుపేద రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందించుటకు గాను కౌన్సిల్ ద్వారా ఏకగ్రీవంగా తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపాలని కోరారు.పలువురు కార్పొరేటర్లు ఆయా డివిజన్లకు సంబంధించిన అనధికారిక నిర్మాణాలు, దోమల నివారణ వీధి దీపాలు సరిగా వెలగక పోవడం కుక్కల బెడద తదితర సమస్యలను కౌన్సిల్ దృష్టికి తీసుకురాగా సంబంధిత విభాగాల అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మేయర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ పోచం పెల్లి శ్రీనివాస్ రెడ్డి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే డిప్యూటీ మేయర్ రిజ్వాన మసూద్ షమీం కార్పొరేట్లతో పాటు బల్దియా కు చెందిన వివిధ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇప్పటికైనా ఇవ్వండి..
## సీఎం రేవంత్ రెడ్డికి బండి సంజయ్ బహిరంగ లేఖ



రాష్ట్రంలో రైతు భరోసా, ఆత్మీయ భరోసా, ఇళ్లు, రేషన్ కార్డులను అర్హులందరికీ అందించకపోవడం దారుణమని కేంద్రవ మంత్రి బండి సంజయ్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన 70లక్షల మంది రైతులుంటే.. ఇప్పటివరకు 65 లక్షల మంది రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేయలేదని చెప్పారు. 10 లక్షల మంది వ్యవసాయ కూలీలుంటే నేటికీ 9 లక్షల 80 వేల మంది రైతుల ఖాతాల్లో డబ్బులు ఎందుకు వేయడంలేదని ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సంజయ్ లేఖ రాశారు. “40 లక్షల కొత్త రేషన్ కార్డులిస్తామని 42,267 మందిని మాత్రమే గుర్తించడం హాస్యాస్పదంగా ఉంది. రాష్ట్రవ్యాప్తంగా 30 లక్షల కుటుంబాలు అర్హులైనప్పటికీ, నేటికీ ఒక్కరంటే ఒక్కరికి కూడా ఇంటిని నిర్మించకపోవడం సిగ్గుచేటు. ఇళ్ల నిర్మాణం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో రూ.7 వేల కోట్లకుపైగా కేటాయింపులు చేసినా.. నయాపైసా ఖర్చు చేయకపోవడం దారుణం. ముఖ్యమంత్రే ఇచ్చిన హామీలనే అమలు చేయలేకపోతే.. మీ నేతృత్వంలో పనిచేసే అధికారులు ఏ విధంగా జవాబుదారీతనంతో పనిచేయగలరు?. ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో రాష్ట్ర సర్కార్ విఫలమైంది. ఇకనైనా అర్హులకు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇళ్లను అందించాలి” అని లేఖలో బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## సైకిల్ పై మొదలు గగనవీధుల్లో ఇస్రో



సూళ్లూరుపేట (తిరుపతి) : ఇస్రో 1963 లో సైకిల్, ఎద్దుల బండ్లపై రాకెట్ పరికరాలను తీసుకుపోయే స్థాయి నుంచి ఈరోజు జి ఎస్ ఎల్ వి-ఎఫ్ 15 100వ రాకెట్ విజయవంతంగా నింగిలోకి పంపించి గగనతలంలో తిరుగులేని శక్తిగా ఎదిగింది. ప్రపంచ దేశాల సైతం భారతదేశాన్ని చూసి గర్విస్తున్నాయి అంటే భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)ను స్థాపించిన విక్రమ సారాభారు, ఆర్యభట్ట, అబ్దుల్ కలాం ఇలా ఎంతోమంది శాస్త్రవేత్తల కృషి ఫలితమే.

### రాకెట్ ప్రయోగం చలిని సైతం లెక్కచేయని వీక్షకులు

బుధవారం ఉదయం 6.23 నిమిషాలకు జిఎస్ఎల్వి-ఎఫ్ 15 నిప్పులు చిమ్ముకుంటూ ఆకాశంలోకి తారా చువ్వా లాగా దూసుకెళ్లింది.ఈ రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు దేశ నలుమూలల నుంచి చిన్న,పెద్ద తేడా లేకుండా తెల్లవారుజామున చలిని సైతం లెక్కచేయకుండా శ్రీహరికోటలో ఏర్పాటు చేసిన గ్యాలరీని చేరుకున్నారు. ఇండియన్ జాతీయ జెండాలతో రాకెట్ వదిలే సమయానికి జై హో భారత్ అంటూ నినాదాలు చేశారు. రాకెట్ ఘన విజయం కావడంతో వారి ఆనందాన్ని హద్దులు లేకుండా పోయాయి.

## నివాస ఆధారిత వైద్య సీట్ల కేటాయింపును
## తిరస్కరించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : పోస్ట్ గ్రాడ్యుయేట్ మెడికల్ కోర్సులకు రాష్ట్ర కోటాలో నివాస ఆధారిత సీట్ల కేటాయింపును సుప్రీంకోర్టు బుధవారం తిరస్కరించింది. ఇది రాజ్యాంగంలోని ఆర్టికల్14ని ఉల్లంఘించడమేనని తీర్పునిచ్చింది. భారతదేశ పౌరులుగా, నివాసితులుగా ఎక్కడైనా నివాసాన్ని ఎంచుకునే హక్కు మనకి ఉందని, అదేవిధంగా భారతదేశంలోని విద్యాసంస్థల్లో ఎక్కడైనా అడ్మిషన్‌ను ఎంచుకునే హక్కును రాజ్యాంగం కల్పించిందని జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ సుదాన్షు ధౌలియా, జస్టిస్ ఎస్.వి.ఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. ”మనమంతా భారత దేశ నివాసులం. ఏ ప్రాంతం, ఏరాష్ట్రం అన్న ప్రశ్న తలెత్తకూడదు. భారతదేశంలో ఎక్కడైనా నివాసాన్ని ఎంచుకునే హక్కు ఉంది. దేశంలో ఎక్కడైనా వ్యాపారం, వృత్తిని నిర్వహించే హక్కు మనకు ఉంది” అని కోర్టు పేర్కొంది. దేశవ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాలను ఎంచుకునే హక్కుని కూడా రాజ్యాంగం కల్పించిందని తెలిపింది. అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులలో మాత్రమే నిర్దిష్ట రాష్ట్రంలో నివసించే వారికి రిజర్వేషన్ల గురించి ఆలోచించవచ్చని కోర్టు అంగీకరించింది. ప్రత్యేక విభాగంలో శిక్షణ పొందిన వైద్యుల ప్రాముఖ్యతను పరిగణనలోకి తీసుకుంటే నివాస ప్రాతిపదికన ఉన్నత స్థాయిలలో రిజర్వేషన్లు ఆర్టికల్ 14ని ఉల్లంఘించవచ్చని కోర్టు అభిప్రాయపడింది. అయితే నేటి తీర్పు ఇప్పటికే మంజూరు చేసిన నివాస ఆధారిత రిజర్వేషన్లపై ప్రభావం చూపదని, అటువంటి ఈ కేటాయింపుల ఆధారంగా పిజి పూర్తి చేసిన విద్యార్థులు కూడా ప్రభావితం కారని కోర్టు పేర్కొంది. పీజి మెడికల్ కోర్సులకు నివాస ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధమని గతంలో పంజాబ్-హర్యానా కోర్టు తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ తీర్పును పలువురు సుప్రీంకోర్టులో సవాల్ చేయగా.. ఇద్దరు సభ్యుల ధర్మాసనం హైకోర్టు తీర్పును సమర్థించింది. కానీ కేసు ప్రాముఖ్యత దృష్ట్యా ముగ్గురు సభ్యుల ధర్మాసనానికి సిఫారసు చేసింది.

## తెలుగురాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల




న్యూఢిల్లీ : రెండు తెలుగు రాష్ట్రాల ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం (ఇసి) బుధవారం విడుదల చేసింది. తెలంగాణలో రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గానికి, ఎపిలో రెండు పట్టభద్రుల, ఒక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గానికి షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. ఫిబ్రవరి 10వ తేదీ వరకు నామినేషన్ల దాఖలు, ఫిబ్రవరి 11న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. ఫిబ్రవరి 13 వరకు నామినేషన్ల ఉపసంహారణ ఉంటుంది. ఫిబ్రవరి 27న పోలింగ్, మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనున్నాయని ఇసి తెలిపింది.

# ప్రయోగాత్మక పౌరస్మృతి




దేశంలో తొలిసారిగా ఒక రాష్ట్రం ఉమ్మడి పౌరస్మృతి (యూసీసీ) అమలుకు శ్రీకారం చుట్టింది. గత ఏడాది ఫిబ్రవరిలో చట్టసభ ఆమోదించిన యూసీసీని ఉత్తరాఖండ్ ఆచరణలోకి తెచ్చింది. ఆ రాష్ట్ర సీఎం సోమవారం డెహ్రాడూన్‌లో యూసీసీ నియమావళి ప్రకటించి, పోర్టల్‌ను ప్రారంభించడంతో కొత్త కథ మొదలైంది. వివాదాస్పద యూసీసీ అమలు ‘దేవభూమి’ నుంచి ఆరంభమైందన్న మాటే కానీ, వివాదాల పెనుభూతం మాత్రం ఇప్పుడప్పుడే వదిలిపెట్టడం కష్టం. ఇదంతా చూపులకు… మతాలకు అతీతంగా అందరికీ ఒకే విధమైన వ్యక్తిగత చట్టాలుండేలా ప్రమాణీకరించే ఉద్దేశంతో చేపట్టిన ప్రయత్నంగా, సమానత్వం - సమన్యాయ సిద్ధాంతాలకు అనుగుణంగా గొప్పగా అనిపించవచ్చు. ఆధునిక విలువలకూ, లైంగిక సమానత్వ - న్యాయాలకూ జై కొట్టినట్టు కనిపించవచ్చు. కానీ, లోతుల్లోకి వెళితే - ఆచరణలో ఇది కీలకాంశాలను అందిపుచ్చుకోలేదు. అనేక లోటుపాట్లు వెక్కిరిస్తాయి. ముఖ్యంగా… చట్టసభలో సమగ్ర చర్చ లేకుండానే, ఏకాభిప్రాయం సాధించకుండానే హడావిడిగా యూసీసీ తేవడం బీజేపీ పాలకుల తెర వెనుక ఉద్దేశాలకు ప్రతీకగా కనిపిస్తుంది. ఉత్తరాఖండ్‌లో ఇకపై పెళ్ళిళ్ళు, విడిపోవడాలు, భరణాలు లాంటివన్నిటికీ అన్ని మతాలకూ ఒకే చట్టం వర్తించనుంది. ఆ రాష్ట్రంలో పెళ్ళిళ్ళ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. చేయకపోతే, జరిమానాతో పాటు, వివాహాల రిజిస్ట్రేషన్ కానివారు ప్రభుత్వ ప్రయోజనాలకు పూర్తిగా అనర్హులు. అలాగే, విడాకుల కేసుల్లో భార్యాభర్తలకు ఒకే నియమావళి వర్తిస్తుంది. బహుభార్యాత్వంపై నిషేధమూ విధించారు. అదే సమయంలో, భిన్న సంస్కృతి, సంప్రదాయాలను అంటిపెట్టుకొని ఉండే షెడ్యూల్డ్ ట్రైబ్‌లను మాత్రం నిషేధం నుంచి మినహాయించారు. ప్రభుత్వ కొత్త ప్రతిపాదనలో కొన్ని అంశాలు నైతిక నిఘా అనిపిస్తున్నాయి. పెళ్ళి చేసుకున్నవారే కాదు, సహజీవనం చేస్తున్నవారూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలనడం, అలా చేయకపోతే జైలుశిక్ష, జరిమానా అనడం బలవంతంగా అందరినీ దారికి తెచ్చుకోవడమే తప్ప, న్యాయపరిరక్షణ అనుకోలేం. అసలు విభిన్న మతాలు, సంస్కృతులు, సంప్రదాయాలకు నెలవైన మన దేశంలో పెళ్ళి, విడాకులు, దత్తత, వారసత్వం, పిత్రార్జితం లాంటి అంశాల్లో అందరినీ ఒకే తాటిపైకి తీసుకు రావాలని సమష్టి వ్యక్తిగత చట్టాలు చేయడం సరైనదేనా అన్నది మౌలికమైన ప్రశ్న. ఎవరి మత ధర్మం వారికి ఉండగా, అందరినీ ఒకే గాటన కట్టి, మూకుమ్మడి పౌరస్మృతిని బలవంతాన రుద్దడ మేమిటని జమైత్ ఉలేమా ఇ- హింద్ లాంటివి అభ్యంతరం చెబుతున్నాయి. షరియాకూ, మతానికీ విరుద్ధమైన చట్టాన్ని ముస్లిమ్‌లు ఆమోదించలేరని కుండబద్దలు కొడుతున్నాయి. ఇలా ఉత్తరాఖండ్ యూసీసీపై ఒకపక్క దేశవ్యాప్తంగా వాడివేడి చర్చలు జరుగుతుండగానే, మరోపక్క గౌరవ ఉపరాష్ట్రపతి హోదాలోని వారు మాత్రం ‘ఇలాంటి చట్టం దేశమంతటా త్వరలోనే రావడం ఖాయమ’ని ఢంకా బజాయించడం విడ్డూరం. నిజానికి, ఉత్తరాఖండ్ యూసీసీలో లోటుపాట్లకు కొదవ లేదు. అందరూ సమానమే అంటున్నా, స్వలింగ వివాహాల ప్రస్తావన లేదేమని కొందరి విమర్శ. అలాగే, దత్తత చట్టాలపైనా యూసీసీ నోరు మెదపలేదని మరో నింద. అందరూ సమానం అంటూనే కొందర్ని కొన్ని నిబంధనల నుంచి మినహాయించడమేమిటని ప్రశ్న. ఎస్టీలకు సహేతుకంగా వర్తించే అదే మినహాయింపులు ఇతర వర్గాలకూ వర్తించాలిగా అన్న దానికి జవాబు లేదు. 44వ రాజ్యాంగం అధికరణం యూసీసీని ప్రస్తావించిందన్నది నిజమే. దీర్ఘకాలంగా యూసీసీపై అందరూ మాట్లాడుతున్నదీ నిజమే. కానీ, అది ఏ రకంగా ఉండాలి, లేదా ఉండకూడదన్న దానిపై ఇప్పటికీ ఎవరికీ స్పష్టత లేదు. పైగా, గందరగోళమే ఉందన్నదీ అంతే నిజం. ఆది నుంచి ఉమ్మడి పౌరస్మృతిని తారకనామంగా జపిస్తున్న కమలనాథులు ఇప్పుడు ఉత్తరాఖండ్‌లో ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారనుకోవాలి. యూసీసీ వల్ల జరిగే మంచి మాట దేవుడెరుగు, అసలిది చేయగలిగిన పనే అని ప్రపంచానికి చాటాలనుకున్నారు. అయితే, ఈ ఉత్తరాఖండ్ యూసీసీ రాజ్యాంగబద్ధత పైనా సందేహాలున్నాయి. ఒక రాష్ట్ర చట్టసభలో చేసిన చట్టాలు ఆ రాష్ట్ర పరిధికే వర్తిస్తాయని 245వ రాజ్యాంగ అధికరణ ఉవాచ. కానీ, రాష్ట్రం వెలుపల ఉన్న ఉత్తరాఖండీయులకూ యూసీసీ వర్తిస్తుందని పేర్కొన్నారు. ఇది హాస్యాస్పదం. అలాగే, సహజీవనాల రిజిస్ట్రేషన్ తప్పదంటున్నారే తప్ప, అలా చేసుకుంటే చట్టపరంగా ఆ భాగస్వాముల పరస్పర హక్కులకు రక్షణ లాంటివేమీ కల్పించ లేదు. వారి ప్రైవేట్ బతుకులు వ్యవస్థలో నమోదై నడిబజారులో నిలవడమే తప్ప, నిజమైన ప్రయో జనమూ లేదు. పైగా 21వ అధికరణమిచ్చిన గోప్యత హక్కుకు విఘాతమే! నిజానికి, గోప్యత హక్కులో సమాచార గోప్యత, స్వతంత్ర నిర్ణయాధికారం కూడా ఉన్నాయని జస్టిస్ పుట్టస్వామి కేసులో తొమ్మండుగురు న్యాయమూర్తుల సుప్రీమ్ కోర్ట్ ధర్మాసనం ఏనాడో తేల్చి చెప్పింది. ఇప్పుడీ యూసీసీ నిబంధన అచ్చంగా దానికి విరుద్ధమే. అలాగే, కులాంతర, మతాంతర వివాహాలపై విచ్చుకత్తులతో విరుచుకుపడి, ప్రాణాలు తీసే స్వభావం నేటికీ మారని సమాజంలో ఈ తరహా నిబంధనలు ఏ వెలుగులకు దారి తీస్తాయి? వెరసి, ఉత్తరాఖండ్ సర్కారు వారి యూసీసీ పైకి పెను సంస్కరణగా కనిపించినా, ఆఖరికి వేర్వేరు చట్టాల్లోని అంశాల్ని అనాలోచితంగా కాపీ చేసి అతికించిన అతుకుల బొంతగా మిగిలింది. ఇది ఏకరూపత పేరిట ప్రభుత్వం బల ప్రయోగం చేయడమే అవుతుంది. ఉత్తరాఖండ్ బాటలోనే ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలూ పయనించి, ఆఖరికి యూసీసీని దేశవ్యాప్తం చేస్తారన్న మాట వినిపిస్తున్నందున ఇకనైనా అర్థవంతమైన చర్చ అవసరం.

# ఆలస్యంగా మేల్కొన్నా..




కాస్త ఆలస్యంగా మేల్కొన్నా.. సరైన దారిలోనే నేడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి అడుగులు వేయడం హర్షణీయం. ఆ అడుగులు ఈ దిశగా పడితేనే రాష్ట్ర ప్రయోజనాలకు దోహదపడుతాయి. ఏ మాత్రం తప్పటడుగులుగా మారినా రాష్ట్రాల హక్కులకు ప్రమాదం వాటిల్లక మానదు. నిజానికి కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన యూజీసీ నిబంధనలను గట్టిగా వ్యతిరేకిస్తున్నాయి. వారితో రేవంత్ రెడ్డి ఈపాటికే గొంతు కలిపి ఉంటే ఇంకా బాగుండేది. ఇప్పటికైనా తెలంగాణ సీఎం కేరళ, తమిళనాడు రాష్ట్రాలతో కలిసి ఉద్యమిస్తామనడం ఆహ్వానించ దగ్గ పరిణామం. విశాల భావాలతో విలసిల్లాల్సిన విశ్వవిద్యాలయాలను కాషాయ రాజకీయ కేంద్రాలుగా మార్చాలన్న కమలనాథుల ఆలోచనల అమలులో భాగమే నేటి యూజీసీ ముసాయిదా. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల నియామకంపై గవర్నర్లకు పూర్తి అధికారం కల్పిస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) జారీచేసిన ముసాయిదా నోటిఫికేషన్ రాష్ట్రాల హక్కులను పాతరేయడమే. సహజంగా యువతలో ఉరకలెత్తే తార్కిక ఆలోచనలకు ఊతమివ్వకుండా నిరర్థక భావోద్వే గాలను వారి బుర్రలోకి జొప్పించే ప్రయత్నాలను అధికారికంగా చేయడమే తాజా నిబంధనల ఉద్దేశ్యం. యూజీసీ నిబంధనల ముసుగులో వర్సిటీలపై అధిపత్యం కోసం కేంద్రం ప్రయత్నిస్తున్నదని మన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన మాటలు ముమ్మాటికీ నిజం. ఉన్నత విద్యా వ్యవస్థను కాషాయికరించాలనుకోవడం మోడీ తలంపులో భాగమే. అదే జరిగితే రాష్ట్ర ప్రభుత్వాల పాత్రను నామమాత్రం చేయడమే. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమే కాదు.. మన సంస్కృతిపై దాడి కూడా. బహుభాషలు, విభిన్న సంస్కృతులు, విభిన్న ఆకాంక్షల సమాహారం మన దేశం. వాటిపై దాడి జరిగితే దేశం మనుగడే ప్రశ్నార్థకమవుతుంది. ఇలాంటి దాడులను తిప్పికొట్టాల్సిన ఆవశ్యకత నేడు అన్ని రాష్ట్రాలపైనా ఉంది. విశ్వవిద్యాలయాలంటేనే మేధో నిలయాలు! వేనవేల చర్చలకు, భావాల సంఘర్షణలకు, నూతన ఆవిష్కరణలకు కేంద్రాలు! ఒక్క మాటలో చెప్పాలంటే భవిష్యత్ దేశ నిర్మాణం జరిగేది అక్కడే. అటువంటి చోట కనీసం పీహెచ్‌డీ నెట్ అర్హతలు లేని వారితో సాంకేతికత, నాటకం, సంగీతం, దృశ్య, ప్రదర్శన కళలు, శిల్పం, యోగా వంటి సబ్జెక్టులు బోధించాలని చూడడం ఆందోళనకరం. సంస్థలకు నాయకత్వం వహించే వ్యక్తి ఆదర్శప్రాయంగా, అందరికీ ఆమోద యోగ్యుడిగా ఉండాలి. కానీ, తాజా మార్గదర్శకాల ప్రకారం ప్రయివేటు రంగానికి చెందిన వారితో పాటు, ఎటువంటి విద్యానుభవమూ లేని వారిని కూడా వైస్ ఛాన్సలర్లుగా నియమించే అవకాశం లేకపోలేదు. ఎందుకంటే ఇదంతా జరిగేది గవర్నర్ కన్నుసన్నల్లోనే! ఇప్పటికే రాష్ట్రాల్లో గవర్నర్లు వ్యవహరిస్తున్న తీరు అనారోగ్యకరంగా ఉన్నది. తాజాగా వీసీల నియామక బాధ్యత కూడా వారికే అప్పగించడమంటే రాష్ట్రప్రభుత్వాలను మరింత ఇబ్బందులకు గురి చేయడమే వారి హిడెన్ ఎజెండాగా ఉంది. విద్యా వ్యవస్థకు ప్రమాదకరంగా ఉన్న ఇలాంటి నిబంధనలను ఫిబ్రవరి 5లోగా వెనక్కి తీసుకోవాలని యూజీసీకి స్పష్టం చేయాల్సిన బాధ్యత విద్యావేత్తలు, అధికారులపై ఉంది. మతతత్వ, కార్పొరేట్ శక్తుల కలయికగా నరేంద్రమోడీ ప్రభుత్వం ఉందన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే అనేక కీలక రంగాలను సంఘ్ పరివారంతోనూ, ఆ భావజాలంతోనూ నింపిన ఘనత కేంద్ర సర్కారుకు ఉంది. ఇప్పుడు ఉన్నత విద్యా రంగాన్ని అటువంటి మౌఢ్యపు ఆలోచనలతో మెదళ్లను నింపుకున్న వారితోనూ, ఆ భావజాలాన్ని ప్రచారం చేసే వారి తోనూ నింపివేయడానికే ఈ కుటిల ఎత్తుగడలకు పాల్పడుతున్నారన్న అభిప్రాయం వ్యక్తమవుతున్నది. పనిలోపనిగా ఉన్నత విద్యను పూర్తి స్థాయిలో వ్యాపారమయం చేసి తమ కార్పొరేట్ స్నేహితుల ఆకాంక్షలను నెరవేర్చడానికి కూడా ప్రతిపాదిత మార్పులు ఉపయోగపడతాయి. అందుకే, రాష్ట్ర ప్రభుత్వాలతో, విద్యారంగనిపుణులతో ఏ మాత్రం చర్చించకుండా, వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం, యూజీసీ ఈ ముసాయిదాను రూపొందించి విడుదల చేశాయి. ఈ చర్య పూర్తిగా అప్రజాస్వామికం! యూనివర్శిటీలు, ఇతర ఉన్నత విద్యాసంస్థల నిర్వహణ కోసం అవుతున్న ఖర్చులో 80 శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వాలే భరిస్తున్నాయి. అయితే, ఈ వాస్తవ పరిస్థితులు, రాజ్యాంగ నిర్దేశాలను కేంద్రంలోని మోడీ సర్కారు నామమాత్రంగా కూడా పట్టించుకోవడం లేదు. అందుకే, కేరళ, తమిళనాడు ప్రభుత్వాలు ఈ చర్యపై తీవ్రంగా స్పందించాయి. రెండు రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మా నాలు చేశాయి. ఈ దిశగా తెలంగాణ శాసనసభలో కూడా తీర్మానం చేసి సీఎం తన చిత్తశుద్ధిని చాటుకోవాల్సిన అవసరం ఉంది. ఉన్నత విద్యను కాషాయీకరించడాన్ని, వ్యాపా రమయం చేసే ఎత్తుగడలను తిప్పికొట్టడానికి జరిగే ఈ పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి. రాజ్యాంగాన్ని, అది నెలకొల్పిన విలువలను రక్షించుకోవాలి. అప్పుడే దేశాన్ని కాపాడుకోగలిగిన వారమవుతాం.

# డోనాల్డ్ ట్రంప్ దుష్టాలోచన !



కుదిరిన ఒప్పందాన్ని ఏదో ఒక సాకుతో ఉల్లంఘించేందుకు, ఆ పేరుతో పాలస్తీనియన్లను అన్నివిధాలా ఇబ్బందులకు గురిచేసేందుకు ఇజ్రాయెల్ చూస్తున్నది. హమాస్, ఇతర సంస్థల వద్ద బందీలుగా ఉన్న తమవారిని విడిపించుకొనేంతవరకు చూసి తరువాత గాజాలోనే తిష్టవేసినా ఆశ్చర్యం లేదనే అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇప్పటి వరకు అది సాగించిన మారణకాండలో వేలాది ప్రాణాలు పోగా గాజా సర్వనాశనమైంది. ఆ ప్రాంతాన్ని ”శుభ్రం చేసే” పేరుతో మిగిలి ఉన్న లక్షలాది మందిని అక్కడి నుంచి బయటకు పంపే దుష్ట ఆలోచనను డోనాల్డ్ ట్రంప్ ముందుకు తెచ్చాడు. ఏనాడూ అక్కడ జరిగిన దుర్మార్గాన్ని తప్పు పట్టని ఆ పెద్దమనిషి నోటి నుంచి ఇలాంటి ప్రతిపాదన వచ్చిందంటే కచ్చితంగా అనుమానించాల్సిందే. అమెరికా నేతల మాటలకు అర్థాలే వేరులే అని వేరే చెప్పనవసరం లేదు. మాతృభూమి కోసం దశాబ్దాలుగా ప్రాణాలను తృణ ప్రాయంగా పరిగణిస్తున్న పాలస్తీనియన్లు సహజంగానే ఈ ప్రతిపాదనను నిర్ద్వంద్వంగా తిరస్కరించారు. శుభ్రం అంటే మొత్తంగా వారిని ఆ ప్రాంతం నుంచి తొలగించటం తప్ప వేరు కాదు. పక్కనే ఉన్న ఈజిప్టు, జోర్డాన్‌కు జనాన్ని శాశ్వతంగా పంపివేయాలన్న దుష్ట ఆలోచన దీని వెనుక ఉంది. తరువాత ఏదో ఒక సాకుతో ఆ ప్రాంతాన్ని ఇజ్రాయెల్‌లో విలీనం చేయాలన్న ఎత్తుగడ ఉందని వేరే చెప్పనవసరం లేదు. గాజాలో జనవరి 18వ తేదీ అర్ధరాత్రి నుంచి కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది, దాని ప్రకారం రెండు దఫాలుగా బందీలు-ఖైదీల విడుదల జరిగింది. అయినప్పటికీ ఉత్తర గాజాలో తమ నివాస ప్రాంతాలకు తిరిగి వచ్చేందుకు పాలస్తీనియన్లను ఇజ్రాయెల్ మిలిటరీ జనవరి 27వ తేదీ వరకు అనుమతించలేదు. ఒక బందీని విడుదల చేయలేదంటూ సాకు చెప్పింది. నిజానికి ఆ బందీ హమాస్ వద్దలేదు, వేరే సంస్థ అధీనంలో ఉన్నాడు. తమకు సరైన సంకేతాలు అందని కారణంగా వదలి పెట్టలేదని వారు చెప్పారు. తరువాత వదలివేశారు. దాంతో విధిలేని స్థితిలో గేట్లు తెరవటంతో బుధవారం నాటికి మూడులక్షల మంది తిరిగి వచ్చారు. వారికి అక్కడ శిధిలాలు తప్ప మరొకటి కనిపించలేదు. ఒప్పందం ప్రకారం గాజాలో పాలస్తీనా ఖైదీలను వదలి పెడుతున్నప్పటికీ మరో ప్రాంతమైన పశ్చిమగట్టులో దాడులు జరిపి అంతకంటే ఎక్కువ సంఖ్యలో అరెస్టులు చేసి జైళ్లలో పెడుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇవన్నీ రెచ్చగొట్టే చర్యలు తప్ప మరొకటి కాదు. వీటిని సహించలేక ఎక్కడైనా ప్రతిదాడులకు దిగితే వాటిని సాకుగా చూపి ఒప్పందాన్ని నీరుగార్చే దుర్మార్గం వీటి వెనుక దాగుంది. ఒప్పందం అమల్లోకి వచ్చిన తరువాత కూడా మరణించిన వారిని కలుపుకొంటే 47,317 మందిని ఇజ్రాయెల్ మిలిటరీ చంపివేసింది, 1,11,494 మందిని గాయపరచింది. మా జనం ఎట్టి పరిస్థితుల్లోనూ మా ప్రాంతాలను లేదా పవిత్ర స్థలాలను వదలి పెట్టరు. గతంలో జరిగిన ఘోరాలను పునరావృతం కానివ్వం అని పాలస్తీనా అధారిటీ వ్యాఖ్యానించింది. ఒప్పందం ప్రకారం ఇజ్రాయెల్ మిలిటరీని గాజా నుంచి ఖాళీ చేయించాలని ట్రంప్‌ను డిమాండ్ చేసింది. ఇజ్రాయెల్ పథకాలు, కుట్రలకు అనుగుణంగా చేసిన ఈ ప్రతిపాదనను అమెరికా వెనక్కు తీసుకోవాలని, మారణకాండనే ప్రతిఘటించిన తాము బలవంతంగా ఇరుగు పొరుగుదేశాలకు తరలిస్తామంటే ఎలా సహిస్తామని గాజాలో అధికారంలో ఉన్న హమాస్ స్పందించింది. హమాస్‌తో పాటు సాయుధ పోరాటం చేస్తున్న పాలస్తీనియన్ ఇస్లామిక్ జీహాద్ సంస్థ కూడా ట్రంప్ ప్రతిపాదనను ఖండించింది. యుద్ధ నేరాలను సమర్థించటం తప్ప వేరు కాదని పేర్కొన్నది. గాజన్లను వారి ప్రాంతాల నుంచి తొలగించకూడదన్న తమ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండదని, సర్వసత్తాక పాలస్తీనా ఏర్పాటు దిశగా ట్రంప్ యంత్రాంగంతో కలసి తాము పని చేస్తామని జోర్డాన్ ప్రకటించింది. ట్రంప్ ప్రతిపాదన ఏ మాత్రం ఆచరణ సాధ్యం కాదని, అరబ్ దేశాలు తిరస్కరిస్తాయని రిపబ్లికన్‌పార్టీ సెనెటర్ లిండ్సే గ్రాహమ్ అన్నాడు. ఎన్ని ప్రాణాలు తీసినా, ఎంత విధ్వంసం జరిపినా తమ మాతృభూమిలోనే తమ బతుకు, ఉన్నదే తింటాం, ఇళ్లు లేకపోతే గుడారాల్లోనే పడుంటాం తప్ప మరొక మాటలేదంటూ తిరిగి వచ్చిన వారు చెబుతున్నారు. పరాయి పంచలకు పోయి ప్రాణాలు కాపాడుకోవాలి, బతుకీడ్వాలంటే ఎప్పుడో వెళ్లిపోయి ఉండేవారం.. అలాంటి బతుకు మాకు వద్దు అంటున్నారంటే కనీవినీ ఎరుగని మారణకాండ జరిగినా అదరలేదు, బెదరలేదు, వారి స్థైర్యం చెక్కుచెదరలేదంటే వారికి వందనాలు చెప్పాల్సిందే !